
UDYAM-TS-02-0308842 www.prathighatana.com

# ప్రతిఘటన

తెలుగు దిన పత్రిక జనం కోసం..

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 32 పేజీలు : 8 శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 వెల : 4/-



‘ఆపరేషన్ కగార్’ ముగింపు వేళ

# మోడీ ఫుల్ హ్యాపీ

ప్రధానిగా తొలిసారి ప్రెస్ మీట్ పెట్టెందుకు సిద్ధం

మావోయిస్టుల అంతంపై కీలక ప్రకటన

నక్సల్స్ ఏరివేతపై స్పష్టమైన వివరణ

హాజరుకానున్న డీజీపీలు, ఇంటలీజెన్స్ హెడ్స్

ప్రతిఘటన, నేషనల్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ‘ఆపరేషన్ కగార్’పై స్వయంగా ప్రధాని మోడీ సంచలన వివరాలను వెల్లడించనున్నారు. ‘మావోయిస్టు రహిత భారత్’ (మావోయిస్ట్ ముక్త్ భారత్) ప్రకటించేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ పుష్కర కాలంలో ఎన్నడూ ప్రెస్ మీట్ పెట్టలేదు. ఫస్ట్ టైమ్ ప్రెస్ మీట్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించాలనుకుంటున్నారు. ఆపరేషన్ కగార్ కోసం కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న మార్చి 31 డెడ్‌లైన్ తర్వాత ఢిల్లీలోనే ఈ ప్రెస్ కాన్ఫరెన్సు జరగనున్నది. దీనికి మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల డీజీపీలు, ఇంటెలిజెన్స్ హెడ్‌లతో పాటు కేంద్ర భద్రతా బలగాల, పారామిలిటరీ ఫోర్సుల హెడ్‌లను కూడా ఆహ్వానించనున్నారు. ఈ ఆపరేషన్ ఎందుకు చేపట్టాల్సి వచ్చింది.. - మిగతా3లో



## భారత్-ఇజ్రాయెల్ మధ్య కీలక ఒప్పందాలు

- మైత్రి మరింత బలపడిందన్న మోదీ, నెతన్యాహు
- భారత్-ఇజ్రాయెల్ బంధం ‘ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం’ స్థాయికి
- ఏఐ, క్వాంటం టెక్నాలజీపై కొత్త ఒప్పందం.. ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలు
- సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ సంఖ్యను 100కి పెంచాలని నిర్ణయం
- తమ బంధం ప్రతి సవాల్‌ను తట్టుకుని నిలిచిందన్న ప్రధాని మోదీ
- ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాడతామని ఇరు దేశాల స్పష్టీకరణ



## ఇక ఇజ్రాయెల్‌లోనూ మన యూపీఐ సేవలు

ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలు అందుబాటులోకి

ప్రధాని మోదీ పర్యటనలో కుదిరిన కీలక ఒప్పందం

వేగంగా, చౌకగా మారనున్న డిజిటల్ లావాదేవీలు

క్రిటికల్ టెక్నాలజీ రంగాల్లోనూ భాగస్వామ్యానికి నిర్ణయం

## సోషల్ మీడియా వేదికలు కంటెంట్ సృష్టికర్తలకు న్యాయమైన ఆదాయ భాగస్వామ్యం కల్పించాలి



## గరం.. నరం.. బేశరం కావొద్దు..

- గ్రూప్-1 అధికారులు నిబద్ధతతో పనిచేయాలి
- రాష్ట్ర నవ నిర్మాణంలో అధికారుల పాత్ర అత్యంత కీలకం
- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతం కోత
- టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి నియమాకాలు చేస్తాం
- గ్రూప్-1.. గ్రూప్-2 అధికారుల శిక్షణ ముగింపు వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర నవ నిర్మాణంలో అధికారుల పాత్ర అత్యంత కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన గ్రూప్-1.. గ్రూప్-2 అధికారుల శిక్షణ ముగింపు వేడుకలో ఆయన ప్రసంగించారు. నిన్నటి వరకు విద్యార్థులుగా.. నిరుద్యోగులుగా ఉన్న మీరు నేడు ప్రభుత్వ ప్రతినిధులుగా బాధ్యతలు - మిగతా3లో

## 100 నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు



- ఈ ఏడాది నుంచే ప్రారంభిస్తాం
- కోర్ అర్బన్? రీజియన్ ఎకానమీ టెక్నాలజీతో నిర్మాణం
- కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా పబ్లిక్ స్కూళ్లు
- ఏఐ దిశగా చదువును నడిపించాలి
- విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్‌తో పాటు పాలు
- ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు కమిషన్ ఏర్పాటు
- విద్యా శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

ప్రతిఘటన, హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఈ ఏడాది నుంచే ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని సౌకర్యాలూ ఉన్న రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలోనే ఇవి ఉండాలన్నారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను - మిగతా3లో




## మెడిసిన్ విద్యార్థులు మానవత్వంతో వైద్యం అందించాలి: మంత్రి కోమటిరెడ్డి

ప్రతిఘటన, నల్లగొండ

మెడికల్ కళాశాల విద్యార్థులు మానవత్వంతో వైద్యం అందించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు. గురువారం నల్లగొండలోని మెడికల్ కళాశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో మొత్తం 35 మెడికల్ కళాశాలలో ఉంటే, అందులో బెస్ట్ కళాశాలగా నల్గొండ మెడికల్ కళాశాలను అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తాను మంత్రి అయినప్పుడు మెడికల్ కళాశాల స్లాబ్ లెవెల్ వరకు ఆగిపోతే.. వెంటనే రూ.85 కోట్లు కేటాయించి పూర్తి - మిగతా3లో

## కాళేశ్వరానికి మేం అభ్యంతరం చెప్పలేదు..



నల్లమల సాగర్‌కు తెలంగాణ సహకరించాలి

సముద్రంలో కలిసే వృథా నీటినే వాడుకుంటాం

గంగ-కావేరి నదుల అనుసంధానం నా చిరకాల కోరిక

అసెంబ్లీలో సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు

ప్రతిఘటన, విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం ఉండదని అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సముద్రంలో వృథాగా కలిసే నీటిని మాత్రమే వినియోగించుకుంటున్నామని వివరించారు. తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు తాము ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని.. అదేవిధంగా నల్లమల సాగర్ విషయంలో పొరుగు రాష్ట్రం సహకరించాలని కోరారు. గంగ-కావేరి నదుల అనుసంధానం తన చిరకాల కోరిక అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై జరిగిన చర్చలో ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. రాష్ట్రంలో నీటి సమస్య శాశ్వతంగా తీరాలంటే నదుల అనుసంధానం ఒక్కటే మార్గమని ఆయన - మిగతా3లో

## విమాన ప్రయాణికులకు గుడ్ న్యూస్.. టికెట్ రద్దుపై డీజీసీఏ కొత్త రూల్స్

- విమాన టికెట్ బుక్ చేశాక 48 గంటల్లో ఫ్రీగా రద్దు లేదా మార్పు
- దేశీయ ప్రయాణానికి 7 రోజులు, అంతర్జాతీయ ప్రయాణానికి 15 రోజుల ముందు వర్తింపు
- విమానయాన సంస్థల వెబ్‌సైట్లలో బుక్ చేసిన టికెట్లకే ఈ సదుపాయం
- పేరు తప్పుగా పడితే 24 గంటల్లోపు ఛార్జీల్లేకుండా సరిచేసుకునే అవకాశం



ప్రతిఘటన
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

## ‘ఆపరేషన్ సిందూర్ 2.0’ ఊహలకు అందనంత భయంకరంగా ఉంటుంది

సరిహద్దుల్లో పాకిస్థాన్ సాగిస్తున్న ప్రచ్ఛన్న యుద్ధంపై భారత సైన్యం తీవ్రస్థాయిలో మండిపడింది. గతేడాది పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ కంటే ఈసారి ప్రతిస్పందన మరింత భీకరంగా ఉంటుందని వెస్ట్రన్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. ఊహలకు అందనంత భయంకరంగా ఉంటుందని అన్నారు. గతంలో భారత క్షిపణులు పాక్ వైమానిక స్థావరాలను, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినప్పుడు పాక్ సైన్యం కాల్పుల విరమణ కోసం భారత కాళ్లపై పడిందని ఆయన గుర్తుచేశారు. నేరుగా యుద్ధం చేసే ధైర్యం లేక ప్రాక్సీల ద్వారా ముసుగు దాడులకు పాకిస్థాన్ పాల్పడుతోందని, ఆ దేశం ఒక దుర్భరమైన, బలహీనమైన స్థితిలో ఉందని కటియార్ విశ్లేషించారు. పరిస్థితిని బట్టి తాము ఎంతటి కఠిన నిర్ణయానికైనా వెనుకాడబోమని, గతంలో చేసిన దానికంటే ఈసారి దెబ్బ తీవ్రత మరింత బలంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఒకవేళ పాక్ తన తీరు మార్చుకోకపోతే, మరోసారి విధ్వంసాన్ని చవిచూడక తప్పదని వ్యాఖ్యానించారు.

## ఇక ఇజ్రాయెల్‌లోనూ మన యూపీఐ సేవలు




భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) తన సేవలను మరో దేశానికి విస్తరించింది. భారత్, ఇజ్రాయెల్ మధ్య డిజిటల్, ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ యూపీఐ వినియోగంపై నేడు కీలక ఒప్పందం కుదిరింది. ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల ఇజ్రాయెల్ పర్యటన ముగింపు సందర్భంగా ఈ చారిత్రక ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందంలో భాగంగా, ఇజ్రాయెల్ దేశీయ చెల్లింపుల వ్యవస్థతో యూపీఐని అనుసంధానిస్తారు. దీనివల్ల ఇరు దేశాల మధ్య చెల్లింపులు మరింత వేగంగా, సులభంగా, తక్కువ ఖర్చుతో పూర్తి చేసేందుకు మార్గం సుగమం అవుతుంది. ఈ పరిణామంపై ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. “ఇజ్రాయెల్‌లో యూపీఐ వినియోగానికి ఒప్పందం కుదరడం ఆనందంగా ఉంది” అని ఆయన తెలిపారు. ఈ ఒప్పందంతో ఇరు దేశాల్లోని వ్యాపారాలకు లావాదేవీల ఖర్చులు, సమయం తగ్గుతాయని భావిస్తున్నారు. యూపీఐ ఒప్పందంతో పాటు పలు కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని వెల్లడించారు. “కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం, కీలక ఖనిజాలు వంటి రంగాల్లో సహకారం కోసం ‘క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ పార్ట్‌నర్‌షిప్’ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అణుశక్తి, అంతరిక్ష రంగాల్లోనూ కలిసి పనిచేస్తాం” అని మోదీ వివరించారు. భారత్‌లో యూపీఐ వ్యవస్థ ఇప్పటికే అత్యంత ప్రజాదరణ పొందింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ అధ్యయనం ప్రకారం, దేశంలోని మొత్తం లావాదేవీల్లో 57 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. ముఖ్యంగా 18-25 ఏళ్ల యువతలో 66 శాతం మంది యూపీఐని వినియోగిస్తున్నారు. ప్రస్తుతం యూఏఈ, సింగపూర్, ఫ్రాన్స్, శ్రీలంక సహా 8కి పైగా దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. తాజాగా ఈ జాబితాలో ఇజ్రాయెల్ కూడా చేరింది.

## విమాన ప్రయాణికులకు గుడ్ న్యూస్.. టికెట్ రద్దుపై డీజీసీఏ కొత్త రూల్స్

విమాన ప్రయాణికులకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) శుభవార్త చెప్పింది. టికెట్ రద్దు, రిఫండ్‌లకు సంబంధించి సివిల్ ఏవియేషన్ రిక్వైర్‌మెంట్స్ (సీఏఆర్)ను సవరిస్తూ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. దీని ప్రకారం, ప్రయాణికులు టికెట్ బుక్ చేసిన 48 గంటల లోపు ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండానే టికెట్‌ను రద్దు చేసుకోవచ్చు లేదా మార్పులు చేసుకోవచ్చు. ఈ కొత్త నిబంధనలు మార్చి 26 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే, ఈ ‘లుక్-ఇన్’ పీరియడ్ సదుపాయానికి కొన్ని షరతులు వర్తిస్తాయి. దేశీయ విమాన ప్రయాణానికి కనీసం 7 రోజుల ముందు, అంతర్జాతీయ ప్రయాణానికి 15 రోజుల ముందు బుక్ చేసుకున్న టికెట్లకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుంది. కేవలం ఎయిర్‌లైన్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా నేరుగా టికెట్లు బుక్ చేసుకున్న వారికే ఈ ప్రయోజనం అందుబాటులో ఉంటుంది. ఒకవేళ వేరే విమానానికి టికెట్ మార్చుకుంటే, ఛార్జీల వ్యత్యాసాన్ని ప్రయాణికులు చెల్లించాల్సి ఉంటుంది. 48 గంటలు దాటిన తర్వాత సాధారణ రద్దు ఛార్జీలు వర్తిస్తాయని డీజీసీఏ స్పష్టం చేసింది. టికెట్లపై పేరు తప్పుగా పడితే, బుక్ చేసిన 24 గంటల్లోపు తెలియజేస్తే ఎలాంటి రుసుము లేకుండా సరిచేసుకోవచ్చని తెలిపింది. ఇక రిఫండ్ల విషయంలోనూ డీజీసీఏ స్పష్టత ఇచ్చింది. ట్రావెల్ ఏజెంట్ల ద్వారా బుక్ చేసుకున్న టికెట్ల రిఫండ్ బాధ్యత కూడా విమానయాన సంస్థలదేనని, 14 రోజుల్లోగా ఆ మొత్తాన్ని వాపసు ఇవ్వాలని ఆదేశించింది. క్రెడిట్ కార్డ్ చెల్లింపుల రిఫండ్‌ను 7 రోజుల్లో, ఆఫీసులో నగదు చెల్లింపులను తక్షణమే పూర్తి చేయాలని పేర్కొంది. బేస్ ఫేర్ నాన్-రిఫండబుల్ అయినప్పటికీ, పన్నులు, ఇతర ఛార్జీలను తప్పనిసరిగా వాపసు ఇవ్వాలని స్పష్టం చేసింది.

## ‘రాహుల్ ఏజ్ పెరుగుతోంది- కానీ ఆ గద్దె దక్కదు’

ఇజ్రాయెల్? పార్లమెంట్?లో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ చేసిన విమర్శలను బీజేపీ గురువారం తీవ్రంగా ఖండించింది. రాహుల్ గాంధీకి వయసు అయిపోతోందని, ఆయనకు ప్రధాని అయ్యే అవకాశం లేనందున కాంగ్రెస్? అసంతృప్తితో ఉందని ఎద్దేవా చేసింది. “రాహుల్ గాంధీ, ఆయన కుటుంబం పూర్తిగా రాజీపడ్డారు. దేశ తొలి ప్రధానిగా ఉన్న సమయంలో జవహర్?లాల్ నెహ్రూ భారత భూభాగాలను చైనా, పాకిస్థాన్?లకు ఎందుకు కానుకగా ఇచ్చేశారో కాంగ్రెస్ దేశానికి చెప్పాలి” అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర డిమాండ్ చేశారు. అంతకుముందు, ఇజ్రాయెల్ పార్లమెంట్?లో ప్రధాని మోదీ ప్రసంగాన్ని కాంగ్రెస్ తప్పుబట్టింది. ఇజ్రాయెల్? ప్రధాని బెంజమిన్ నెతన్యాహును మోదీ నిస్సిగ్గుగా సమర్థించారని విమర్శించింది. “గాజాలో మారణహోమానికి పాల్పడుతున్న, వేలాది మంది పాలస్తీనియన్లను ఆకలితో అలమటించేలా చేస్తున్న నెహన్యాహు ప్రభుత్వానికి మోదీ నిస్సిగ్గుగా మద్దతు ఇచ్చారు” అని కాంగ్రెస్ సీనియర్ నేత ఆనంద్? శర్మ ఎక్స్ వేదికగా విమర్శించారు.

**బీజేపీ కౌంటర్ ఎటాక్?**

కాంగ్రెస్ విమర్శలపై బీజేపీ ప్రతిదాడికి దిగింది. దేశానికి, ప్రధాని మోదీకి ఏదైనా మంచి జరిగినప్పుడు కాంగ్రెస్? దానిని ‘చెడు వార్త’గా భావిస్తుందని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర విమర్శించారు. “ఇజ్రాయెల్ పార్లమెంట్?లో ప్రధాని మోదీకి లభించిన గౌరవం దేశానికే గర్వకారణం. అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా మోదీ, మోదీ అని నినదించారు. అది 140 కోట్ల భారతీయుల పట్ల ఇజ్రాయెల్ ప్రజలకు ఉన్న ప్రేమకు నిదర్శనం” అని ఆయన పేర్కొన్నారు. “భారత్?-ఇజ్రాయెల్ వ్యూహాత్మక సంబంధాల బలోపేతానికి మోదీ చేసిన కృషికి గుర్తింపుగా ఆయనకు స్పీకర్ ఆఫ్? ది కెస్సెట్? మెడల్? లభించింది. కానీ అధికారం (ప్రధాని పీఠం) దక్కలేదనే బాధలో కాంగ్రెస్ ఉంది. రాహుల్ బాబాకు వయస్సు మళ్లుతోంది. కానీ ఆయనకు ప్రధాని పీఠం దక్కదు.”

**నెహ్రూపై తీవ్ర ఆరోపణలు**

ఎప్?స్టీన్? ఫైల్స్ ప్రభావంతో మోదీ రాజీపడ్డారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించడంపై సంబిత్ పాత్ర తీవ్రంగా స్పందించారు. ఆయన జవహర్?లాల్? నెహ్రూపై సంచలన ఆరోపణలు చేశారు. నెహ్రూ హయాంలో భారత్? మ్యాప్?ను శాశ్వతంగా మారుస్తూ చైనా, పాకిస్థాన్?లకు కీలక భూభాగాలను అప్పగించారని ఆరోపించారు. చైనాకు కోపం వస్తుందనే భయంతో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వాన్ని తిరస్కరించారని అన్నారు.

# భారత్-ఇజ్రాయెల్ మధ్య కీలక ఒప్పందాలు



భారత్, ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు ప్రతి సవాల్‌ను తట్టుకుని కాలపరీక్షకు నిలిచాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై ఏర్పడిన ఈ బంధం ఎంతో బలమైనదని పేర్కొన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని ‘శాంతి, ఆవిష్కరణ, శ్రేయస్సు కోసం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం’స్థాయికి పెంచుతూ చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. జెరూసలేంలో గురువారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ మాట్లాడారు. అంతకుముందు ఇరు దేశాల మధ్య పలు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) జరిగాయి. కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో సహకారాన్ని వేగవంతం చేసేందుకు ‘క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ పార్ట్‌నర్‌షిప్’ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలను వినియోగించేందుకు ఒప్పందం కుదరడం సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో సహకారానికి సుదీర్ఘ చరిత్ర ఉందని, దీన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. ఇజ్రాయెల్ సహకారంతో భారత్‌లో ఏర్పాటు చేసిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయవంతం కావడంతో, వాటి సంఖ్యను 100కు పెంచనున్నట్లు వెల్లడించారు. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి తుది రూపు ఇస్తామని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై ఇరు దేశాల వైఖరి స్పష్టంగా ఉందని, దానికి ప్రపంచంలో చోటు లేదని మోదీ స్పష్టం చేశారు. గాజా శాంతి ప్రణాళిక ద్వారా శాంతికి మార్గం ఏర్పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇచ్చిందని పునరుద్ఘాటించారు. తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ చారిత్రక గడ్డపై అడుగుపెట్టడం గర్వంగా, భావోద్వేగంగా ఉందని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ ‘క్నెస్సెట్’లో ప్రసంగించే అవకాశం కల్పించినందుకు, స్పీకర్ మెడల్‌తో సత్కరించినందుకు నెతన్యాహుకు, ఇజ్రాయెల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మోదీ పర్యటన చిన్నదే అయినా అద్భుతం: నెతన్యాహు ప్రశంసలు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన చిన్నదే అయినప్పటికీ, అది అసాధారణంగా ఫలవంతమైందని, హృదయాలను కదిలించిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. గురువారం జెరూసలేంలో ఇరు నేతల మధ్య చర్చల అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “ఇది ఒక అద్భుతమైన పర్యటన. పర్యటన ముగింపు కూడా అంతే అద్భుతంగా ఉంది. నిన్న ఇజ్రాయెల్ పార్లమెంట్ ‘నెస్సెట్’లో మోదీ చేసిన ప్రసంగం అందరి కళ్లను చెమర్చేలా చేసింది” అని నెతన్యాహు ప్రశంసించారు. ఇరు దేశాల్లోని ప్రతిభావంతుల మధ్య సహకారం గురించి చర్చించామని, వాటిని నిర్దిష్ట ప్రణాళికలుగా మారుస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా భారత్‌లో ప్రభుత్వ స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. ఇది ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం చాలా సమర్థవంతంగా పనిచేస్తోందని నెతన్యాహు కితాబిచ్చారు. “ఆవిష్కరణలను అందిపుచ్చుకున్న వారికే భవిష్యత్తు ఉంటుంది. భారత్, ఇజ్రాయెల్ గర్వించదగిన ప్రాచీన నాగరికతలు. భవిష్యత్తును అందిపుచ్చుకోవడానికి మేం నిశ్చయించుకున్నాం. కలిసికట్టుగా మరింత అభివృద్ధి సాధించగలం” అని అన్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్, ప్రెసిషన్ ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో కలిసి పనిచేయడం ద్వారా ప్రతి ఒక్కరి సామర్థ్యాన్ని వెలికితీయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్ చేరుకున్న ప్రధాని మోదీకి నెతన్యాహు దంపతులు ఘన స్వాగతం పలికారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

# సోషల్ మీడియా వేదికలు కంటెంట్ సృష్టికర్తలకు న్యాయమైన ఆదాయ భాగస్వామ్యం కల్పించాలి

**ప్రతిఘటన, తెలంగాణ బ్యూరో రిపోర్టర్ కానుగుల సాయి కిషోర్**



న్యూఢిల్లీ: కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా వేదికలు కంటెంట్ సృష్టికర్తలతో న్యాయమైన రీతిలో ఆదాయాన్ని పంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టులు, సాంప్రదాయ మీడియా సంస్థలు, దూర ప్రాంతాల్లో కూర్చొని కంటెంట్ రూపొందించే సృష్టికర్తలు, ఇన్‌ఫ్లూయెన్సర్లు, ప్రొఫెసర్లు, పరిశోధకులు నేటి డిజిటల్ ప్రపంచంలో తమ కృషితో వేదికలకు విలువను తెస్తున్న వారందరికీ సముచిత భాగస్వామ్యం లభించాలి అని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు వ్యక్తులు మరియు సంస్థలు అప్లోడ్ చేసే కంటెంట్ ద్వారా గణనీయమైన లాభాలు పొందుతున్నాయని, అందువల్ల ఆ ఆదాయంలో కంటెంట్ సృష్టికర్తలకు సరైన వాటా ఇవ్వడం న్యాయసమ్మతమని మంత్రి తెలిపారు. “డిజిటల్ ఎకోసిస్టమ్‌లో సమానత్వం, పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థ కోసం ఆదాయ పంపిణీ సూత్రాన్ని సరిచేయాల్సిన సమయం వచ్చింది” అని ఆయన అన్నారు. డిజిటల్ కంటెంట్ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఇది కీలకమని, సమానమైన ఆదాయ భాగస్వామ్యం సృష్టికర్తలకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని కూడా పేర్కొన్నారు.

**కంటెంట్‌పై కఠిన నిబంధనలు**

ఇదే సమయంలో ఎలక్ట్రానిక్స్ మరియు ఐటి మంత్రిత్వ శాఖ (మీవత్) ఐటి (ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ మరియు డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) నియమాలు, 2021లో సవరణలను ప్రతిపాదించింది. డీప్‌ఫేక్‌లు మరియు ాూ× ద్వారా సృష్టించబడే తప్పుడు సమాచారాన్ని అరికట్టడం లక్ష్యంగా ఈ మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

**ప్రతిపాదిత నిబంధనల ప్రకారం:**

“సింథటిక్‌గా సృష్టించబడిన కంటెంట్” అని స్పష్టమైన లేబుల్ తప్పనిసరి. వీడియోలు, చిత్రాల్లో కనీసం 10% విజువల్ ప్రదర్శనలో గుర్తింపు ఉండాలి. ఆడియో కంటెంట్‌లో ప్రారంభ 10% వ్యవధిలో గుర్తింపు చూపించాలి. మెటాడేటా శాశ్వతంగా ఉండాలి, దానిని మార్చడం లేదా తొలగించడం అనుమతించబడదు.

భారతదేశంలో 50 లక్షలకుపైగా వినియోగదారులు కలిగిన ప్రధాన సోషల్ మీడియా మధ్యవర్తి సంస్థలు (ూూవీ×ం) ఉదాహరణకు ఫేస్‌బుక్, యూట్యూబ్, స్నాప్‌చాట్ ఈ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాల్సి ఉంటుంది. ప్లాట్‌ఫారమ్‌లు తెలిసీ తెలియని విధంగా లేబుల్ చేయని లేదా తప్పుడు ప్రకటనలతో ఉన్న ాూ× కంటెంట్‌ను అనుమతిస్తే, అది ఐటి చట్టం ప్రకారం ‘డ్యూ డిలిజెన్స్’ లోపంగా పరిగణించబడుతుందని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. డిజిటల్ వేదికలలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థ, మరియు న్యాయమైన ఆదాయ పంపిణీ సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా కేంద్రం మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

# ఎన్‌సీఈఆర్‌టీ వివాదం- బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం

ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యపుస్తకంలో ‘న్యాయవ్యవస్థలోని అవినీతి’ గురించి ఒక అధ్యాయం చేర్చడంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ వివాదాస్పద అంశాన్ని పిల్లల పాఠ్యాంశంగా రూపొందించిన వారిని బాధ్యులుగా చేస్తామని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గురువారం పేర్కొన్నారు. ప్రభుత్వానికి న్యాయవ్యవస్థపై పూర్తి గౌరవం ఉందని, ఆ వ్యవస్థను అగౌరవపరిచే ఉద్దేశం ఏమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థను అప్రతిష్ఠపాలు చేసే ఒక సంఘటిత కుట్ర జరిగినట్లు కనిపిస్తోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ఈ కీలక ప్రకటన చేయడం గమనార్హం.

**బీజేపీ స్టాండ్ ఇదే!**

మరోవైపు బీజేపీ కూడా ఈ అంశంపై స్పందించింది. ఎన్?సీఈఆర్?టీ పుస్తకంలో న్యాయవ్యవస్థలో అవినీతి గురించి ఉన్న వివాదాస్పద అధ్యాయాన్ని ‘సున్నితమైన అంశంగా’ అభివర్ణించింది. తాము దేశ న్యాయవ్యవస్థను గౌరవిస్తామని, దాని నిష్పాక్షిక పనితీరు పట్ల గర్విస్తున్నామని పేర్కొంది. “ఇది చాలా సున్నితమైన అంశం. పార్టీ ప్రతినిధిగా నేను ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నాను. భారత్?లోనే కాకుండా ప్రపంచం మొత్తంలో భారత న్యాయవ్యవస్థ అంత స్వతంత్రమైనది, అర్హత కలిగినది మరెక్కడా లేదని నేను చెబుతాను. భారత న్యాయవ్యవస్థ పట్ల మనందరికీ ఎంతో గౌరవం, గర్వం ఉన్నాయి. ఇది ప్రతి ఒక్కరి హృదయంలోని భావన.” బుధవారం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు, ప్రభుత్వం న్యాయవ్యవస్థకు అండగా ఉంటుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారని సంబిత్ పాత్ర గుర్తుచేశారు.




**ఆ పుస్తకంపై నిషేధం**

వివాదాస్పద ఎన్?సీఈఆర్?టీ 8వ తరగతి సామాజిక శాస్త్ర పుస్తకంలో అవినీతి, భారీగా పేరుకుపోయిన కేసులు, సరిపడా సంఖ్యలో న్యాయమూర్తులు లేకపోవడం వంటివి న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లుగా పేర్కొన్నారు. అంతేకాదు న్యాయవ్యవస్థలో అవినీతి అనే సబ్?ఛాప్టర్?ను చేర్చారు. ఇదే తీవ్ర వివాదానికి దారి తీసింది. అందుకే ఈ పాఠ్యపుస్తకంపై సుప్రీంకోర్టు పూర్తిస్థాయి నిషేధం విధించింది. అంతేకాదు ఫిజికల్, డిజిటల్ రూపంలో ఉన్న అన్ని కాపీలను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది.

తాము రూపొందించిన 8వ తరగతి పాఠ్యపుస్తకంలో ‘అనుచిత కంటెంట్ ఉండడం’పై నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) క్షమాపణలు చెప్పింది. సదరు పాఠ్యాంశాన్ని తొలగిస్తామని పేర్కొంది. ఇది జరిగిన ఒక రోజు తర్వాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్, “వారు తుపాకీతో కాల్చారు. న్యాయవ్యవస్థ రక్తమోడుతోంది” అంటూ ఎన్‌సీఈఆర్‌టీపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

**పాత్రపై విచారణ చేయాలి!**

మరోవైపు ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో ‘న్యాయవ్యవస్థలోని అవినీతి’ అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ సమర్థించారు. గత దశాబ్ద కాలంగా పాఠ్యపుస్తకాల రూపకల్పనలో ‘రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్’ (ఆర్ఎస్ఎస్) సాగించిన ‘దుర్మార్గపు, ద్వేషపూరిత చర్యల’పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. “ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో న్యాయవ్యవస్థపై ఉన్న విమర్శనాత్మక ప్రస్తావనల పట్ల సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం సరైనదే. నిజానికి గత దశాబ్దకాలంగా ఈ పుస్తకాలను తిరిగి రాసిన తీరు సిగ్గుచేటు. ఇది ఆర్?ఎస్?ఎస్ చేస్తున్న దుర్మార్గపు, కుట్రపూరితమైన పని. వాస్తవానికి ఈ మొత్తం ముఠాపై విచారణ జరగాలి.”

**వారికి షోకాజ్ నోటీసులు**

పిల్లల పాఠ్యపుస్తకంలో ‘న్యాయవ్యవస్థలో అవినీతి’ అనే ఉప-అధ్యాయాన్ని చేర్చినందుకు విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శికి, ఎన్?సీఈఆర్?టీ డైరెక్టర్? దినేశ్ ప్రసాద్ సక్లానీకి సుప్రీంకోర్టు గురువారం షోకాజ్? నోటీసులు జారీ చేసింది. కోర్టు ధిక్కార చర్యలు, ఇతర చట్టాల కింద వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరించాలని కోరింది. వాస్తవానికి ఇప్పటికే ఎన్?సీఈఆర్?టీ క్షమాపణలు చెప్పినప్పటికీ, ఈ అంశంపై సుమోటోగా చేపట్టిన విచారణను నిలిపివేయడానికి నిరాకరించింది. అంతేకాదు ఈ ఉత్తర్వులు ఉల్లంఘించే ఏ ప్రయత్నమైనా న్యాయపరిపాలనలో నేరుగా జోక్యం చేసుకున్నట్లు, కోర్టు ధిక్కారచర్యలు చేపట్టినట్లే భావిస్తామని హెచ్చరించింది. సదరు వివాదాస్పద అధ్యాయాన్ని ఆమోదించిన టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్స్ కమిటీకి సంబంధించిన పూర్తి రికార్డులను సమర్పించాలని సుప్రీంకోర్టు ఎన్?సీఈఆర్?టీని ఆదేశించింది. ముఖ్యంగా ఆ పాఠ్యాంశ రూపకల్పన బృందంలోని సభ్యుల పేర్లు, వారి అర్హతలు, ఇతర వివరాలను అందజేయాలని స్పష్టం చేసింది.

# 100 నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు

-మొదటిపేజీ తరువాయి

లేటెస్ట్ టెక్నాలజీతో, కార్పొరేట్ స్కూళ్ల తరహాలో నిర్మించాలని సీఎం ఆదేశించారు. క్యూర్ పరిధిలో 12 కొత్త ఇంటిగ్రేటెడ్ స్కూల్స్? నిర్మాణమూ ఏడాది లోపు పూర్తి కావాలని చెప్పారు. నగరంలోని భారతీయ విద్యాభవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లలో ఉండే అన్ని వసతులూ వీటిలో ఉండాలన్నారు. క్యూర్‌లో అప్‌గ్రేడ్ చేయనున్న 17 పాఠశాలలు, అదనపు గదులు, ఇతర వసతులు కల్పించనున్న 164 స్కూళ్ల పనుల్లో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో 99 రోజుల పాటు చేపట్టనున్న కార్యక్రమాల్లో వారంపాటు విద్యా సంబంధ అంశాలకు కేటాయించాలని సూచించారు.

**ఏఐ దిశగా చదువును నడిపించాలి..**

ప్రస్తుతం ప్రపంచాన్ని ఆర్టిఫిషియల్? ఇంటెలిజెన్స్? (ఏఐ) శాసిస్తోందని, అందువల్ల పాఠశాల స్థాయి నుంచి ఏఐ బోధనకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏఐపై టీచర్లు, లెక్చరర్లకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఏఐతో వచ్చే అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకునేలా పాఠాలు, బోధన ఉండాలన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలు, ఏటీసీల్లో కాలం చెల్లిన కోర్సులను తొలగించి, ఏఐ కోర్సులు ప్రారంభించాలని చెప్పారు. ఇవి పూర్తి చేసిన వాళ్లకు వెంటనే ఉపాధి అవకాశాలు లభించేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు నిధులు కేటాయిస్తామన్నారు. ఇప్పటికే ఉస్మానియా వర్సిటీకి రూ.1000 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. మిగతా వర్సిటీలకు ఎంత నిధులు అవసరమనే దానిపై నివేదిక సమర్పించాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్? బాలకిష్టారెడ్డిని సీఎం ఆదేశించారు.

**బ్రేక్ ఫాస్ట్‌తో పాటు పాలు..**

ఈ విద్యా సంవత్సరం నుంచి అన్ని పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ అమలు చేయాలని సీఎం ఆదేశించారు. దీనిపై అధికారులు, హారేకృష్ణ మిషన్? ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. బ్రేక్‌ఫాస్ట్‌తోపాటు ప్రతి విద్యార్థికి పాలు అందించాలని, విజయా డెయిరీ నుంచి పాలను సేకరించాలని ఆదేశించారు. అలాగే, విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, పుస్తకాలతో పాటు ఈ ఏడాది నుంచి కిట్ అందజేయాలన్నారు. అందులో స్కూల్ బ్యాగ్, పెన్నులు, పెన్సిళ్లు, షార్పనర్లు, రంగుల పెన్సిళ్లు, జామెట్రీ బాక్సులు, డిక్షనరీ, బూట్లు, సాక్సులు ఉండాలని చెప్పారు. దీనికి కావాల్సిన మొత్తాన్ని బడ్జెట్‌లో పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు.

**ఫీజుల నియంత్రణపై..**

ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు సంబంధించి తెలంగాణ ప్రైవేటు పాఠశాలల ఫీజు రెగ్యులటరీ మానిటరింగ్ కమిషన్ తమ నివేదికలోని అంశాలను సీఎం రేవంత్ రెడ్డికి అందించింది. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలు, తెలంగాణలో తీసుకోవాల్సిన అంశాలను సభ్యులు వివరించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్?, డీఈవోల నేతృత్వంలో పాఠశాలలను పరిశీలించి, ఫీజుల కట్టడిపై నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో రిటైర్డ్ జడ్జి లేదా రిటైర్డ్ చీఫ్ సెక్రెటరీ స్థాయిలోని కమిటీ తుది నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. ఫీజు నియంత్రణకు సంబంధించి తల్లిదండ్రులు, మేధావులు, సామాజికవేత్తల అభిప్రాయ సేకరణకు ముసాయిదాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని సీఎం సూచించారు. అనంతరం తెలంగాణ విద్యావిధానంపై తాము రూపొందించిన నివేదికను తెలంగాణ విద్యా కమిషన్? ఆకునూరి మురళి, సభ్యులు సీఎంకు అందజేశారు. వివిధ రాష్ట్రాలు, దేశాల్లో పర్యటించి, అత్యుత్తమ విధానాలు పరిశీలించి వీటిని రూపొందించినట్లు వాళ్లు సీఎంకు వివరించారు.

# గరం.. నరం.. బేశరం కావొద్దు..

-మొదటిపేజీ తరువాయి

స్వీకరిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఆకలినైనా భరిస్తారు కానీ అవమానాన్ని.. ఆధిపత్యాన్ని సహించరని గుర్తు చేశారు. రాచరికం నుండి ప్రజాస్వామ్యం వరకు ఈ గడ్డపై జరిగిన పోరాటాల స్ఫూర్తిని అధికారులు తమ పనితీరులో ప్రతిబింబించాలని సూచించారు. సమ్మక్క-సారలమ్మ.. కొమరం భీం.. చాకలి ఐలమ్మ వంటి వీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రజాసేవలో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం క్షేత్రస్థాయిలో నిరుపేదలకు చేరడంలో అధికారులదే ప్రధాన బాధ్యత అని సీఎం పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు.. రేషన్ కార్డు.. ఉచిత విద్యుత్.. రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలకు అధికారులే కళ్లు.. చెవులు అని వ్యాఖ్యానించారు. సచివాలయంలో తాను చేసే నిర్ణయాలు అమలయ్యేది అధికారుల చిత్తశుద్ధి వల్లనే అని స్పష్టం చేశారు. కేవలం ఎనిమిది సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకుంటే గ్రూప్-1 అధికారులు ఐఏఎస్ హోదా పొందే అవకాశం ఉందని.. ఆ దిశగా కష్టపడి పనిచేయాలని ప్రోత్సహించారు. పనిచేసే చోట ఎస్ఆర్ శంకరన్ వంటి నిజాయితీ గల అధికారులను స్ఫూర్తిగా తీసుకోవాలని హితవు పలికారు.

**తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతం కోత**

కుటుంబ విలువలపై సీఎం కీలక వ్యాఖ్యలు చేస్తూ తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుండి 15 శాతం కోత విధించి.. ఆ మొత్తాన్ని నేరుగా తల్లిదండ్రుల ఖాతాల్లో వేసేలా చట్టం తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. చదువు కోసం ఎంతో కష్టపడిన తల్లిదండ్రులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. అలాగే అధికారుల శిక్షణ కోసం హార్వర్డ్ యూనివర్సిటీతో ఎంఓయూ కుదుర్చుకోనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో హార్వర్డ్ ప్రతినిధులే హైదరాబాద్ వచ్చి అధికారులకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

**టీజీపీఎస్సీని ప్రక్షాళన చేస్తాం**

నిరుద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి పారదర్శకంగా ఈ నియామకాలు పూర్తి చేశామని సీఎం వివరించారు. లీగల్ చిక్కులను అధిగమించి అభ్యర్థుల పక్షాన ప్రభుత్వం నిలబడి నియామక పత్రాలు అందజేసిందని గుర్తు చేశారు. మెరిట్ ప్రాతిపదికన ఎంపికైన మిమ్మల్ని అధికారులుగా చూడటం తనకు గర్వకారణంగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. శిక్షణ ముగిసిన నేపథ్యంలో రేపటి నుండి క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉండి బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్
# ఆ బస్సుల్లో టికెట్ ధరల తగ్గింపు

ప్రయాణికుల కోసం టీజీఎస్? ఆర్టీసీ 'చల్లని' శుభవార్త ప్రకటించింది. సంస్థ నష్టాలను తగ్గించి ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్?) పెంచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలో ఉన్న మెట్రో డీలక్స్ బస్సులతో పాటు ఎలక్ట్రిక్? మెట్రో ఏసీ సర్వీసుల్లో టికెట్ రేట్లను తగ్గిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్టీసీ ఉన్నతాధికారి డిపో మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేశారు. మార్చి 1 నుంచి మే చివరి వరకు తగ్గింపు ధరలు అమల్లో ఉండనున్నాయి. ఈ వేసవిలో సూర్యుడి భగభగల నేపథ్యంలో ఏసీ ప్రయాణికులను ఆకర్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

**ప్రయోజనాలు ఏంటో తెలుసా!**

హైదరాబాద్ మహానగరంలో ప్రస్తుతం 275 మెట్రో డీలక్స్? బస్సులు 255 ట్రిప్పులు, 90 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు 731 ట్రిప్పులు తిరుగుతున్నాయి. వీటిలో 60 శాతానిపైగా ఆక్యుపెన్సీనే లేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడున్న ధరలను సవరించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఆ సవరించిన ధరల జాబితాను చూస్తే ఇలా ఉన్నాయి. మెట్రో డీలక్స్? బస్సులో గతంలో నాలుగు కిలోమీటర్ల ప్రయాణానికి రూ.30 టికెట్? ఉండగా, ప్రస్తుతం దాన్ని రూ.25కు తగ్గించారు. ఇక ఈ-మెట్రో ఏసీ సర్వీసులో గతంలో రూ.35 ఉండగా ఇప్పుడు రూ.25కి తగ్గించారు.

పాత, కొత్త ధరలను పోల్చితే ప్రయాణికులకు లబ్ధి ఇలా

| దూరం (కి.మీలలో ) | మెట్రో డీలక్స్? ఆదా (రూ.ల్లో) | ఈ- మెట్రో ఏసీ ఆదా |
| --- | --- | --- |
| 1-3 | 0 నుంచి 10 | 5 నుంచి 10 |
| 4-15 | 5 నుంచి 10 | 10 నుంచి 15 |
| 16-21 | 10 నుంచి 15 | 10 నుంచి 15 |
| 22-30 | 5 నుంచి 10 | 5 నుంచి 10 |

**మరో 1085 ఎలక్ట్రిక్ బస్సులు**

గ్రేటర్ హైదరాబాద్‌లో మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు త్వరలోనే




రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. నగరంలో ప్రజా రవాణాను మరింత వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం ఈ డ్రైవ్? పథకం కింద టీజీఎస్? ఆర్టీసీ ఎలక్ట్రిక్? బస్సులను అందుబాటులోకి తీసుకురానుంది. రాబోయే రోజుల్లో విద్యుత్? రవాణా వ్యవస్థ దిశగా మరింత ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా సంస్థ 1085 ఎలక్ట్రిక్? బస్సులను తీసుకు వస్తుంది.

**పాస్‌లు ఉన్నాయి కానీ బస్సుల్లేవు!**

నగరంలో ప్రతి నెల పది వేల మంది ఆర్డినరీ మంత్లీ పాస్?లు తీసుకుంటున్నారు. ఎక్స్?ప్రెస్? పాస్?లు 80,000 మంది, మెట్రో డీలక్స్? బస్సు పాసులు 9000 మంది తీసుకుంటున్నారు. డీలక్స్? పాస్? తీసుకున్నవారికి ఆర్డినరీ, ఎక్స్?ప్రెస్?లలోనూ ప్రయాణించే సౌకర్యం కూడా ఉంది. దీని వల్ల సులభతర ప్రయాణం, సౌకర్యవంతంగా ఉంటుందని డీలక్స్? పాస్? తీసుకుంటే సర్వీసులు తగ్గుతున్నాయి. గత సంవత్సరంలో ఏప్రిల్?లో మెట్రో డీలక్స్? బస్సులను రోడ్డెక్కించిన ఆర్టీసీ, మొదట్లో 1ఎ ,49 వీ, 3ఖ, 3, 3ఖూ, 16 ూ మార్గాల్లో ప్రారంభించింది. ఈ తర్వాత మరికొన్నింటిని ఈసీఐఎల్? క్రాస్?రోడ్స్?, ఏఎస్?రావునగర్?, సఫిల్?గూడ, అనుటెక్స్?, మల్కాజిగిరి, మెట్టుగూడ, రైల్? నిలయం, సికింద్రాబాద్?, అఫ్జల్?గంజ్?, క్రాస్?రోడ్స్, బర్కత్?పురా, విద్యానగర్?, తార్నాక తదితర ప్రాంతాలకు సర్దుబాటు చేసింది. ఆ తర్వాత కొన్నాళ్లకు బస్సులను వేరే మార్గాలకు మళ్లించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

## బ్యాంకు మేనేజర్?నే బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు!
## - రూ.1.44 కోట్లు స్వాహా

ఉగ్రవాదులతో సంబంధాలున్నాయని కెనరా బ్యాంకు మాజీ మేనేజర్‌ను బెదిరించిన సైబర్ నేరగాళ్లు, డిజిటల్ అరెస్టు చేస్తున్నామంటూ రూ.1.44 కోట్లు కొట్టేశారు. హైదరాబాద్?లోని కొండాపూర్‌కు చెందిన 76 ఏళ్ల వృద్ధుడు కెనరా బ్యాంకు మేనేజర్‌గా జాబ్? చేసి పదవీ విరమణ పొందారు. జనవరి 17వ తేదీన ఆయనకు ఒక ఫోన్‌కాల్ వచ్చింది. ముంబయి ఏటీఎస్ నుంచి మాట్లాడుతున్నామని, ఉగ్రవాదులకు నిధులు సమకూర్చిన వ్యవహారంలో కేసు నమోదైందని చెప్పారు. ఆ తర్వాత కుమార్ పేరుతో మరొకరు కాల్‌లోకి తీసుకున్నాడు. కామేశ్వర్ ఆధార్ కార్డు వివరాలతో బ్యాంకు ఖాతాలు తెరిచినట్లు గుర్తించామని, లావాదేవీల వివరాలు తనిఖీలు చేస్తామని చెప్పారు. తనకు ఉగ్రవాదులు, లావాదేవీలతో ఎలాంటి సంబంధంలేదని కామేశ్వరన్ చెప్పినా పట్టించుకోలేదు. ముకేశ్ శర్మ అనే మరో వ్యక్తి కాల్‌లోకి వచ్చాడు.

**బ్యాంకు లావాదేవీలు తనిఖీ**

కోర్టు ఆదేశాల ప్రకారమే తాము పని చేయాల్సి ఉంటుందని, ఈ విచారణ పూర్తయ్యే వరకూ హైదరాబాద్ నగరం దాటి వెళ్లొద్దని సైబర్ నేరగాళ్లు సూచించారు. కోర్టు విచారణ కు ముందు కామేశ్వరన్ పేరును క్రైమ్ రికార్డుల్లో తనిఖీ చేయాల్సి ఉందని అన్నాడు. కొద్దిసేపటి తర్వాత అజయ్‌కుమార్ బన్సల్ పేరుతో మరొకరు కాల్‌లోకి వచ్చి అంతర్జాతీ య స్థాయిలో ఉగ్రవాదులకు నిధులు సమకూర్చిన కేసు కామేశ్వరన్ పేరుతో అనుమానితు డిగా ఉన్నాడని బెదిరించాడు. వృద్ధుడిని వీడియోకాల్‌లోకి తీసుకుని బ్యాంకు లావాదేవీలు తనిఖీ చేశారు. అనంతరం ఏటీఎస్ డీసీపీ ముకేశ్ వర్మ వీడియోకాల్‌లో వచ్చాడు. వృద్ధుడై నందున తాను సహాయం చేస్తానని, అంతకుముందు చెప్పినట్లు వినాలని సూచించాడు.

**బెయిలిప్పిస్తామంటూ పదే పదే డబ్బు అడగడం**

ఈ కేసు వ్యవహారం గురించి కుటుంబ సభ్యులు సహా ఎవరితోనూ పంచుకోవద్దని, ఆన్‌లైన్‌లో కూడా వెతకొద్దని హెచ్చరించారు. ఫోన్లు స్విచాఫ్ చేయించారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఇవన్నీ పాటించాల్సిందేనని భయపెట్టారు. కామేశ్వరన్ తాను సహకరిస్తానని చెప్పాడు. బ్యాంకు లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నందున తనిఖీ చేయాల్సి ఉందని, తాము చెప్పిన ఖాతాలకు డబ్బు బదిలీ చేయాలని ముకేశ్ చెప్పాడు. తనిఖీ పూర్తయ్యాక ఫిబ్రవరి 19వ తేదీన కోర్టు ఆదేశాలతో అంతా తిరిగి చెల్లిస్తామని అన్నాడు.

## 'ఆపరేషన్ కగార్' ముగింపు వేళ
## మోడీ ఫుల్ హ్యాపీ

-మొదటిపేజీ తరువాయి

అమలు కోసం చేసిన కసరత్తు.. వివిధ రాష్ట్రాలతో సమన్వయం.. పోలీసు బలగాల సహకారం.. యాంటీ నక్సల్ విభాగాల చీఫ్‌లు.. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ చేసిన కృషి.. వీటన్నింటిని వివరించాలనుకుంటున్నారు.

**దాదాపు ముగింపు దశకు చేరిన ఆపరేషన్ కగార్ :**

గతంలోని కేంద్ర ప్రభుత్వాలు ఆపరేషన్ గ్రీన్ హంట్ , ఆపరేషన్ ప్రహార్, ఆపరేషన్ సమాధాన్ , ఆపరేషన్ కవచ్ .. ఇలా అనేక పేర్లతో మావోయిస్టుల, నక్సలైట్ల ఏరివేత కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నాయి. వీటికి తోడు ఆ ఉద్యమాన్ని నిర్మూలించడానికి యాంటీ నక్సల్ స్క్వాడ్, గ్రేహౌండ్స్ , సాల్వజుడుం (చత్తీస్‌గఢ్), సీఆర్‌పీఎఫ్‌లో 'కోబ్రా', మహారాష్ట్రలో సీ-60, చత్తీస్‌గఢ్‌లో డీఆర్‌జీ , ఒడిశాలో ఎస్ఓజీ .. ఇలా అనేక ప్రత్యేక పోలీసు విభాగాలు ఏర్పడ్డాయి. వీటికి కొనసాగింపుగా కేంద్ర ప్రభుత్వం 2024 జనవరిలో ఆపరేషన్ కగార్ పేరుతో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. మావోయిస్టు ముక్త్ భారత్ లక్ష్యంగా దేశవ్యాప్తంగా సంయుక్త చర్యలకు శ్రీకారం చుట్టింది. నిర్దిష్టంగా 2026 మార్చి 31 వరకు దేశంలో ఎక్కడా మావోయిస్టు కార్యకలాపాలు లేకుండా చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. ఇప్పటివరకు దాదాపు 90 శాతానికి పైగానే ఆపరేషన్ పూర్తయిందన్నది కేంద్ర సర్కార్ భావన. సాధించిన ఫలితాలపై హోం మంత్రి అమిత్ షా ఇటీవలే రివ్యూ చేశారు.

**ఎన్‌కౌంటర్లు, సరెండర్లు, కూంబింగ్ చర్యలు :**

ఆపరేషన్ కగార్ ఆశించిన ఫలితాలే ఇస్తున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఒకవైపు కూంబింగ్ చర్యలతో సైనికంగా ఏరివేత చర్యలు చేపడుతూనే మరోవైపు లొంగుబాట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించాయి. గతేడాది సెప్టెంబరు నుంచి పదుల సంఖ్యలో కేంద్ర, రాష్ట్ర కమిటీల సభ్యులు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వందల సంఖ్యలో డివిజన్, జిల్లా, ఏరియా కమిటీల సభ్యులు లొంగిపోయారు. పీఎల్‌జీఏ బెటాలియన్లలోని కంపెనీల కమాండెంట్లు, మిలిటరీ కమిషన్ సభ్యులు, ప్లాటూన్ సహా దళాల కమాండర్లు, మిలీషియా సభ్యులు ఆయుధాలతో సహా లొంగిపోయారు. పదుల సంఖ్యలో కేంద్రకమిటీ, పోలిట్‌బ్యూరో, రాష్ట్రకమిటీలు, స్పెషల్ జోనల్ కమిటీల నేతలు ఎన్‌కౌంటర్‌లలో హతమయ్యారు. ఈ ఘటనలతో మావోయిస్టు కేడర్ డీమోరల్ అయ్యి సరెండర్ల బాట పట్టారు.

**మిగిలింది గణపతి సహా కొద్దిమంది నేతలే :**

పాతిక మందితో ఉన్న కేంద్ర కమిటీ ఇప్పుడు ముగ్గురికి మాత్రమే పరిమితమైందని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించారు. టాప్ మోస్ట్ లీడర్ గణపతి సహా కొద్దిమంది మాత్రమే ఉన్నారని, ఇందులో యాక్టివ్‌గా ఉన్నది చాలా తక్కువ అని తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకోడానికి, అరెస్టు చేయడానికి, లొంగిపోయేలా ఒత్తిడి చేసేందుకు చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. డెడ్‌లైన్‌కంటే ముందే టార్గెట్ కంప్లీట్ అవుతున్నదని అమిత్ షా సహా ఆయా రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు, పోలీసు ఉన్నతాధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. నెల రోజుల వ్యవధిలో ఆపరేషన్ కగార్‌ను సంపూర్ణంగా పూర్తి చేసి ప్రధాని ద్వారా మొత్తం దేశానికి ఒక స్పష్టమైన మెసేజ్ ఇవ్వాలన్నది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం. ఆ తర్వాత చేపట్టబోయే కార్యాచరణ ఏంటనేది కూడా ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా ఆ వేదికగా ప్రకటించే అవకాశమున్నది. డెడ్‌లైన్ తర్వాత ఏ రోజున ప్రెస్ కాన్ఫరెన్సు ఉండేదీ కేంద్రం ప్రకటించనున్నది.

## మెడిసిన్ విద్యార్థులు మానవత్వంతో వైద్యం అందించాలి: మంత్రి కోమటిరెడ్డి

-మొదటిపేజీ తరువాయి

చేయించానని కోమటిరెడ్డి గుర్తుచేశారు. మెడికల్ కళాశాలలో మొత్తం 350 మంది విద్యార్థులు ఉండగా, కళాశాలకు ఆటోలో వచ్చి పోతూ ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రెండు బస్సులు తీసుకొని నెలలోనే ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. కళాశాల చదివే వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఏ సమస్య ఉన్న తన దృష్టికి లేదా మేయర్ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మోడల్ సిటీగా చేస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. అన్ని వృత్తుల కన్నా వైద్య వృత్తి పవిత్రమైనదని అన్నారు . నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల అన్ని ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేయబడిందని, వైద్య కళాశాలలో చదివే విద్యార్థులు సబ్జెక్టులతో పాటు, మానవత్వాన్ని కూడా నేర్చుకోవాలని, తెల్ల కోటు బాధ్యతకు "సింబల్ "అని అన్నారు. కళాశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తీర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని , వైద్య కళాశాల విద్యార్థుల కోసం రెండు ఏసీ బస్సులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. నెలలోపు వీటిని మంజూరు చేస్తామన్నారు. ఇటీవలే ఏఐజి ఆసుపత్రి డాక్టర్ నాగేశ్వరరెడ్డిని ప్రభుత్వ వైద్య కళాశాలకు తీసుకురావడం జరిగిందని, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో చదివిన పి జి విద్యార్థులను పరిశోధన నిమిత్తం తన ఆసుపత్రిలో ప్రతి సంవత్సరం 45 మంది చొప్పున తీసుకునేందుకు అంగీకరించారని, ఇందుకు సంబంధించిన ఎం ఓ యు ను త్వరలోనే కుదుర్చుకోనున్నట్లు ఆయన వెల్లడించారు.నల్గొండ పట్టణంలో వైద్య విద్యనే కాకుండా, చదువుకోసం ప్రతి పేద విద్యార్థికి సహకారం అందిస్తామని, ఇందుకు తమను సంప్రదించాలని, విద్యాభివృద్ధిలో భాగంగా బోట్టు గూడా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను, అలాగే ప్రతిక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని , పట్టణంలోని మరికొన్ని పాఠశాలలను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దుతామని, 900 కోట్ల రూపాయలతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, రాబోయే రోజుల్లో నల్గొండను స్మార్ట్ సిటీగా, మోడల్ సిటీగా చేస్తామని తెలిపారు.

## కాళేశ్వరానికి మేం అభ్యంతరం చెప్పలేదు..

-మొదటిపేజీ తరువాయి

అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వంశధార నుంచి పెన్నా వరకు అనుసంధాన ప్రక్రియ పూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ బృహత్తర కార్యం పూర్తయిన తర్వాత తెలుగు తల్లికి జలహారతి ఇస్తామని వ్యాఖ్యానించారు. తన హయాంలో రెండోసారి పుష్కరాలు రాబోతున్నాయని.. వీటిని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటివరకు సాగునీటి ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు ఖర్చు చేసిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఆ ఘటన ఎన్టీఆర్‌కు దక్కుతుంది :**

రాయలసీమ అభివృద్ధిపై స్పందిస్తూ.. ఆ ప్రాంతం రాళ్లసీమగా మారకుండా దిశానిర్దేశం చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. గాలేరు-నగరి, తెలుగుగంగ వంటి కీలక ప్రాజెక్టులు ఆయన చొరవతోనే ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. సీమ వాసులకు సాగునీరు అందించిన తర్వాతే చెన్నైకి నీళ్లు తరలించారని వివరించారు. రాష్ట్రంలోని మెజారిటీ ప్రాజెక్టులు గతంలో ఎన్డీయే, ఎన్టీఆర్ హయాంలోనే రూపుదిద్దుకున్నాయని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి గడువు విధించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి 14 వారాల సమయం కేటాయించామని.. పురోగతిపై ప్రతి వారం నివేదికలు సమీక్షిస్తానని చెప్పారు. జూలై నాటికి వెలిగొండ ఫేజ్-1 నుంచి నీళ్లు విడుదల చేస్తామని భరోసా ఇచ్చారు. గత పాలకులు పనులు పెండింగ్‌లో పెట్టి హడావుడి చేశారని విమర్శించారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు.. శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీటిని తరలించి రైతాంగాన్ని ఆదుకున్నామని వివరించారు. ఉత్తరాంధ్రలోని 11 ప్రాజెక్టులను ప్రస్తుత పదవీ కాలంలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**పోలవరం ప్రాజెక్టును ఎమ్మెల్యేలు సందర్శించాలి**

పోలవరం ప్రాజెక్టును సందర్శించాలని ఎమ్మెల్యేలకు ఆయన సూచించారు. పుష్కరాల కంటే ముందే ఈ ప్రాజెక్టును ప్రారంభించే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం ఉండదని స్పష్టం చేశారు. సముద్రంలో వృధాగా కలిసే నీటిని మాత్రమే వినియోగించుకుంటున్నామని వివరించారు. తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు తాము ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని.. అదేవిధంగా నల్లమల సాగర్ విషయంలో పొరుగు రాష్ట్రం సహకరించాలని కోరారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ధ్యేయంగా టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని ముందుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

ప్రతిఘటన
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

## సంపాదకీయం

# మావోయిస్టు రహిత సమాజం సాధ్యమా!

"కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'తో అనేక మంది మావోయిస్టులను తుడిచి పెట్టేస్తున్నారు." ఇది మొన్నటి వార్త. "మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాళ కేశవరావును, మావోయిస్టుల సాయుధ వ్యూహకర్త హిడ్మాను ఎన్‌కౌంటర్‌లో అంతమొందించారు. మల్లోజుల వేణుగోపాల్, ఆశన్న సహా వందలాది మంది లొంగిపోయారు." ఇది నిన్నటి వార్త. " చివరికి మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి, అలియాస్ దేవ్ జీ, పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లా రాజిరెడ్డి తెలంగాణా పోలీసుల ముందు లొంగిపోతున్నారు. మోడీ ప్రభుత్వం మావోయిస్టులను పూర్తిగా తుడిచి పెట్టేస్తోంది." అన్నది తాజాగా వెలువడిన వార్త. ఇలాంటి వార్తలను, వారు ఉపయోగించిన భాషను గమనిస్తే, నిజమేనని నమ్మే అవకాశమే ఎక్కువ. కానీ ఇందులో కొన్ని సత్యాలతోపాటు అసత్యాలు, అర్ధసత్యాలు కూడా ఉన్నాయి. కాంగ్రెస్ పాలనలోనే 'ఎన్ కౌంటర్'లు మొదలైనప్పటికీ, బీజేపీ పాలనలో అవి తారాస్థాయికి అందుకున్నాయి. మావోయిస్టులను ప్రత్యక్షంగా చంపివేయడానికి కేంద్ర ప్రభుత్వమే రంగంలోకి దిగింది. ఆపరేషన్ గ్రీన్ హంట్, ఆపరేషన్ సమాధాన్, ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ వంటి పేర్లతో మావోయిస్టుల ఏరి వేత మొదలుపెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వంతో పోల్చుకుంటే, పన్నెండేళ్ళ క్రితం కేంద్రంలో అధికారంలోకొచ్చిన హిందుత్వ వాద బిజేపి ప్రభుత్వం నేటి మావోయిస్టు పార్టీ పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తోంది. ఏడాది క్రితం 'కగార్' ఆపరేషన్‌ను ప్రారంభించిన కేంద్రం, ఈ ఏడాది మార్చి 31 కల్లా మావోయిస్టు రహిత భారత దేశాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. తమకు జీవనాధారమైన భూమిని నిలబెట్టుకోవడం ప్రజలకు జీవన్మరణ పోరాటమైనప్పుడు, వారి ఆందోళనలు తిరుగుబాట్లు అనివార్యమై, అవి సాయుధ రూపాన్ని సంతరించకుంటాయి. భూమి కోసం, భుక్తికోసం ఉద్భవించిన తెలంగాణా సాయుధపోరాటం నిజాం పాలనను అంతమొందించింది. ప్రజలు కోరిన భూమి సమస్యను పరిష్కరించకుండా, నిజాంను రాజ్ ప్రముఖ్‌గా చేసి, అతని ఆధ్వర్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వేల సంఖ్యలో కమ్యూనిస్టులను చంపేసింది. భూమి సమస్య వల్లనే 1967లో నక్సల్ బరీ ఉద్యమం తలెత్తింది. సాయుధ పోరాట మార్గంతో 1969లో ఏర్పడిన సిపిఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో శ్రీకాకుళ రైతాంగ ఉద్యమంగా ఊపందుకుంది. ఈ ఉద్యమంలో పాల్గొన్న విప్లవకారులను ప్రభుత్వం ఎన్‌కౌంటర్ల పేరుతో చంపేయడం మొదలు పెట్టింది. అదే సమయంలో తెలంగాణా ప్రాంతంలో కూడా లెక్కలేనన్ని 'ఎన్‌కౌంటర్లు' జరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేపట్టిన భూసంస్కరణలు, ప్రజల మౌలికమైన భూమి సమస్యను పరిష్కరించలేకపోయింది. అత్యధిక ప్రజల జీవనాధారం భూమి కావడంతో, భూమి కోసం అనేక మంది యువకులు ప్రాణాలను లెక్కచేయకుండా సాయుధ పోరాట పంథాను అనుసరించారు. సిపిఐ(ఎంఎల్) పీపుల్స్ వార్ 1980లో ఏర్పడి, ప్రజలకు సాయుధ మద్దతుగా నిలబడింది. తెలంగాణా గ్రామాల్లో 'నీ బాంచెన్ దొర' 'నీ కాల్మొక్త దొర' అనే స్థాయి నుంచి, భూస్వాములకు వ్యతిరేకంగా ఎదురొడ్డేలా ప్రజలకు ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కలిగించగలిగింది. ఎన్ని ఎన్‌కౌంటర్లు జరిగినా, ఎంత మంది యువకులను, నాయకులను పోగొట్టుకున్నా, పోలీసులు, ప్రభుత్వాధికారులు, పెత్తందార్ల దౌర్జన్యాలను పీపుల్స్ వార్ చాలా మటుకు నిలువరించగలిగింది. పీపుల్స్ వార్ దెబ్బకు కొందరు భూస్వాములు గ్రామాలను వదిలిపెట్టి నగరాలకు, పట్టణాలకు వలస వెళ్ళారంటే, ఆ ఉద్యమం ఎంత బలంగా పాదుకుందో వేరే చెప్పనవసరం లేదు. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2004లో పీపుల్స్ వార్‌తో చర్చలు కూడా జరిపింది. ఆ చర్చల చివరి రోజునే పీపుల్స్ వార్ కాస్తా మావోయిస్టు పార్టీగా ఆవిర్భవించింది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి పెద్ద ఎత్తున భూములను కార్పొరేట్ శక్తులకు బదలాయించడం మొదలైంది. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌లో విలువైన ఖనిజాలకోసం ఆదివాసీలను వారి భూముల నుంచి తరిమేయడానికి కేంద్రం చేపట్టిన చర్యలను మావోయిస్టులు ఆదివాసీలతో కలిసి ప్రతిఘటించడం మొదలుపెట్టారు. మావోయిస్టులను అంతం చేయందే కార్పొరేట్ శక్తులకు భూముల బదలాయింపు సాధ్య కాదన్న నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం వచ్చేసింది. దీంతో మావోయిస్టులకు, కేంద్ర బలగాలకు ప్రత్యక్ష యుద్ధం మొదలైంది. ఫలితంగా కేంద్రం మావోయిస్టులపై 'ఆపరేషన్ కగార్' యుద్ధం ప్రకటించింది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు(బస్వరాజు), చలపతి, గాజర్ల గణేశ్, రామచంద్రారెడ్డి వంటి అగ్ర నాయకులను ఎన్ కౌంటర్ పేరుతో చంపేశారు. ఆదివాసీ అయిన హిడ్మా వంటి మిలటరీ వ్యూహకర్తను పట్టుకుని ఎన్‌కౌంటర్ పేరుతో చంపేశారు. హిడ్మాతో దొరికిన మరో 60మందిని అరెస్టు చూపించారు. మల్లోజుల వేణుగోపాల్, ఆశన్న వంటి వారి ఆధ్వర్యంలో వందలాది మంది ఆయుధాలతో లొంగిపోయారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చినప్పటి నుంచి మావోయిస్టు ఉద్యమం బాగా దెబ్బతింది. ఒక్క ఏడాదిలోనే 300 మందిని ఎన్‌కౌంటర్ల పేరుతో చంపేశారు. వేల సంఖ్యలో లొంగుబాట్లు జరుగుతున్నాయి. అగ్రనాయకత్వం కూడా లొంగిపోతోంది. తిండి తీర్థం దొరికినా దొరకకపోయినా, కనీస సదుపాయాలకు నోచుకోకుండా, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, నాలుగైదు దశాబ్దాలపాటు అడవుల్లో సాయుధంగా పోరాడిన నాయకులు, కేవలం ప్రాణాలను నిలబెట్టుకోవడం కోసం లొంగిపోతున్నారంటే నమ్మగలమా! ప్రస్తుత పరిస్థితిలో సాయుధ పోరాటం సాధ్యంకాదని, లీగల్ పద్ధతిలో పనిచేయడానికి లొంగిపోతున్నారా! భవిష్యత్తు వ్యూహంతో లొంగిపోతున్నారా! హర్రీడ్ జస్ట్ స్ ఈజ్ బర్రీడ్ జస్టిస్ (తొందరపడి చెప్పే తీర్పు న్యాయానికి సమాధి). ఈ దేశంలో భూమి సమస్య పరిష్కారం కానంత వరకు, అసమానతలు, దోపిడీ అంతమయ్యేవరకు సాయుధ తిరుగు బాట్లు జరుగుతూనే ఉంటాయన్నది చరిత్ర చెప్పే పాఠం.

# విద్యార్థి- ఉపాధ్యాయ నిష్పత్తి సరిదిద్దే ప్రయత్నం

ప్రభుత్వ పాఠశాలల పునరుజ్జీవనానికి ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణే మార్గమా? అనే ప్రశ్న ఈ మధ్యకాలంలో రాష్ట్ర విద్యా వ్యవస్థలో కేంద్రబిందువుగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ అనే అంశం కేవలం పరిపాలనా నిర్ణయంగా కాకుండా, ప్రభుత్వ విద్యా భవిష్యత్తును ప్రభావితం చేసే కీలక విధానంగా చర్చకు వచ్చింది. విద్యార్థుల నమోదు తగ్గుదల, ఉపాధ్యాయుల అసమతుల పంపిణీ, ప్రభుత్వ వ్యయం సమర్థ వినియోగం వంటి అంశాలు ఈ నిర్ణయానికి నేపథ్యంగా నిలిచాయి. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఈ ప్రక్రియను పూర్తిగా అమలు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం, దీనిపై జరుగుతున్న రాజకీయ?సామాజిక చర్చలకు మరింత బలం చేకూర్చింది. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థను వెనక్కి తిరిగి పరిశీలిస్తే, ఉపాధ్యాయ నియామకాలు, బదిలీలు, పదోన్నతులు తరచుగా ప్రాంతీయ, రాజకీయ ఒత్తిళ్లకు లోనైన సందర్భాలు అనేకం. ఒక దశలో విద్యార్థుల సంఖ్యకు మించిన ఉపాధ్యాయులు పట్టణ ప్రాంతాల్లోని కొన్ని పాఠశాలల్లో కేంద్రీకృతమవగా, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల్లో కనీస అవసరానికి సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ గతంలో నిర్వహించిన అంతర్గత సర్వేలు ఈ అసమానతలను స్పష్టంగా చూపించాయి. కొన్ని పట్టణ పాఠశాలల్లో ఉపాధ్యాయ?విద్యార్థి నిష్పత్తి 1:15 లేదా 1:18గా ఉండగా, అదే సమయంలో గిరిజన మండలాల్లో ఈ నిష్పత్తి 1:55 నుంచి 1:65 వరకు పెరిగినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ పరిస్థితి విద్యా నాణ్యతపై మాత్రమే కాకుండా, సమాన అవకాశాల సూత్రంపైనా తీవ్ర ప్రభావం చూపింది. తాజా గణాంకాల ప్రకారం రాష్ట్రంలో సుమారు లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో దాదాపు నాలుగు లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. అయితే విద్యార్థుల నమోదు సంఖ్య గత పది సంవత్సరాల్లో గణనీయంగా తగ్గింది. 2013?14లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదైన విద్యార్థుల సంఖ్య సుమారు 60 లక్షలుగా ఉంటే, 2023?24 నాటికి అది 40 లక్షల లోపుకు తగ్గినట్లు విద్యాశాఖ గణాంకాలు సూచిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల విస్తరణ, పట్టణాలకు వలసలు, జనాభా ధోరణుల మార్పు, ఆంగ్లమాధ్యమంపై పెరుగుతున్న ఆసక్తి వంటి కారణాలు ఈ తగ్గుదలకు దోహదపడ్డాయి. విద్యార్థుల సంఖ్య తగ్గినా, ఉపాధ్యాయుల సంఖ్య అదే స్థాయిలో కొనసాగడం వల్ల అసమతులత మరింత పెరిగింది.


ఈ పరిస్థితుల్లోనే ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ అనే భావన విధాన పరంగా ముందుకు వచ్చింది. హేతుబద్ధీకరణ అంటే ఉద్యోగాలను తొలగించడం కాదు, ఉన్న వనరులను అవసరమైన చోట అవసరమైనంతగా పంపిణీ చేయడం. విద్యార్థుల సంఖ్య, తరగతుల సంఖ్య, పాఠశాల స్థాయి, భౌగోళిక పరిస్థితులు వంటి ప్రమాణాల ఆధారంగా ప్రతి పాఠశాలకు ఎంతమంది ఉపాధ్యాయులు అవసరమో నిర్ణయించడం ఈ ప్రక్రియ యొక్క మూల ఉద్దేశం. ప్రభుత్వ నివేదికల ప్రకారం ప్రస్తుతం సుమారు 20 శాతం పాఠశాలల్లో అవసరానికి మించిన ఉపాధ్యాయులు ఉండగా, దాదాపు 30 శాతం పాఠశాలల్లో తీవ్ర కొరత ఉంది. ఒక పాఠశాలలో 30 నుంచి 40 మంది విద్యార్థులకు ముగ్గురు లేదా నలుగురు ఉపాధ్యాయులు ఉండగా, మరో పాఠశాలలో 200 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండటం వంటి ఉదాహరణలు ఈ అసమతులతను స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. జాతీయ విద్యా విధానం సూచనలు కూడా ఈ నిర్ణయానికి బలమైన ఆధారంగా నిలిచాయి. ప్రాథమిక స్థాయిలో 1:30, ప్రాథమికోన్నత స్థాయిలో 1:35 ఉపాధ్యాయ?విద్యార్థి నిష్పత్తి ఉండాలన్న మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా సూచించింది. ఈ ప్రమాణాలను అమలు చేయాలంటే కొత్త నియామకాలు చేపట్టడం కన్నా ముందుగా ఉన్న ఉపాధ్యాయులను సమర్థంగా వినియోగించడమే ఆచరణాత్మక మార్గమని రాష్ట్ర విద్యాశాఖ భావించింది. ఆర్థిక శాఖ అంచనాల ప్రకారం, హేతుబద్ధీకరణ పూర్తయితే ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయల ప్రభుత్వ వ్యయం సమర్థంగా వినియోగంలోకి వస్తుంది. అవసరానికి మించిన ఉపాధ్యాయులున్న పాఠశాలల్లో వేతనాలపై ఖర్చయ్యే అదనపు వ్యయం తగ్గి, కొరత ఉన్న పాఠశాలల్లో విద్యా నాణ్యత మెరుగుపడే అవకాశం ఏర్పడుతుంది. ఈ నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాల స్పందన మిశ్రమంగా ఉంది. కొన్ని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాలు హేతుబద్ధీకరణ అవసరాన్ని సూత్రప్రాయంగా అంగీకరిస్తూనే, అమలు విధానంపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఉద్యోగ భద్రతకు భంగం కలగకూడదని, బలవంతపు బదిలీలు కుటుంబ జీవనాన్ని అస్తవ్యస్తం చేయకూడదని వారు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు, దూర ప్రాంతాలకు బదిలీ అయితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని సంఘాలు పేర్కొంటున్నాయి. మరోవైపు కొన్ని సంఘాలు మాత్రం సరైన డేటా ఆధారంగా, పారదర్శకంగా అమలు చేస్తే హేతుబద్ధీకరణ వల్ల ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అభిప్రాయ పడుతున్నాయి.

ప్రభుత్వం ఈ విమర్శలకు ప్రతిస్పందిస్తూ, హేతుబద్ధీకరణ వల్ల ఒక్క ఉపాధ్యాయుడి ఉద్యోగం కూడా పోదని, వేతనాలు తగ్గవని స్పష్టం చేసింది. బదిలీల్లో పారదర్శకత కోసం ఆన్‌లైన్ విధానం, పాయింట్ల వ్యవస్థ అమలు చేస్తామని, సీనియారిటీ, సామాజిక పరిస్థితులు, వైద్య కారణాలకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చింది. వేసవి సెలవుల కాలాన్ని వినియోగించి ఈ ప్రక్రియను పూర్తిచేయడం ద్వారా విద్యా సంవత్సరం మధ్యలో బోధనకు అంతరాయం కలగకుండా చూడాలన్నది ప్రభుత్వ వ్యూహం. జిల్లాల వారీగా డేటా సేకరణ, మండల స్థాయి సమీక్షలు, రాష్ట్ర స్థాయి ఆమోదం వంటి దశలను ఇప్పటికే ఖరారు చేసింది.

సామాజిక కోణంలో చూస్తే ఈ నిర్ణయం ఎంతో కీలకం. గ్రామీణ, పేద, వెనుకబడిన వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలపై ఆధార పడుతున్నారు. అక్కడ ఉపాధ్యాయుల కొరత ఉండటం అంటే నేరుగా ఆ వర్గాల భవిష్యత్తును దెబ్బతీయడమే. హేతుబద్ధీకరణ ద్వారా ఈ ప్రాంతాలకు తగినంత ఉపాధ్యాయులు అందుబాటులోకి వస్తే విద్యలో సమాన అవకాశాలు పెరుగుతాయి. ఇది రాజ్యాంగంలోని సమానత్వం, సామాజిక న్యాయం అనే సూత్రాలకు అనుగుణమైన చర్యగా భావించవచ్చు.అయితే ఈ ప్రక్రియలో సవాళ్లు కూడా తక్కువ కావు. తక్కువ విద్యార్థులున్న పాఠశాలల విలీనాలు, గ్రామ స్థాయిలో భావోద్వేగాలు, రాజకీయ ఒత్తిళ్లు ఈ సంస్కరణకు అడ్డంకులు కావచ్చు. కొన్ని గ్రామాల్లో పాఠశాల ఒక గుర్తింపుగా ఉండటం వల్ల మార్పులకు వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశముంది. అందువల్ల ప్రభుత్వం కేవలం పరిపాలనా ఆదేశాలతో కాకుండా, తల్లిదండ్రుల సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి, విశ్వాసాన్ని గెలుచుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. మొత్తంగా చూస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఒక కీలక విధాన మార్పు. ఇది సమర్థంగా, పారదర్శకంగా, మానవీయంగా అమలైతే ప్రభుత్వ పాఠశాలల పునరుజ్జీవనానికి దారి తీసే అవకాశం ఉంది. విద్యా నాణ్యత మెరుగు పడటం, ఉపాధ్యాయ – విద్యార్థి నిష్పత్తి సమతుల్యం కావడం, ప్రభుత్వ వ్యయం సమర్థంగా వినియోగం కావడం వంటి లక్ష్యాలు సాధ్యమవుతాయి. అయితే ఈ ప్రయత్నం విజయం సాధిస్తుందా లేదా అన్నది పూర్తిగా అమలు విధానంపైనే ఆధారపడి ఉంటుంది. హేతుబద్ధీకరణ ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తును నిజంగా మారుస్తుందా అన్న ప్రశ్నకు సమాధానం రానున్న విద్యా సంవత్సరంలోనే స్పష్టమవుతుంది.

# బ్రిటీష్ పాలకులకు సింహ స్వప్నం

భారత స్వాతంత్ర ఉద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, పండిత్ రామ్‌ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్‌సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా, అష్ఫాకుల్లా ఖాన్‌ల సహచరుడిగా బ్రిటీషువారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆజాద్ గర్వించదగ్గ అసహాయ శూరుడు, అసమాన వీరుడు. భగత్ సింగ్ మార్గ నిర్దేశకుడిగా పేరుగాంచిన ఆజాద్ పూర్తిపేరు చంద్రశేఖర సీతారామ్ తివారి. ఆయన "పండిత్‌జీ"గా కూడా పిలువబడ్డాడు. 1857 తరువాత సాయుధ పోరాటం చేసిన వీరుల్లో మొట్టమొదటి వాడు, దేశ ప్రజల రక్షణ కోసం ధర్మ యుద్ధమే సరైనది గట్టిగా నమ్మినవాడు ఆజాద్. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఝాబువా జిల్లా, బాద్రా గ్రామంలో పండిట్ సీతారామ్ తివారి, జగరానీ దేవీలకు 1906 జూలై 23వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ జన్మించాడు. ప్రాథమిక విద్యను సొంత గ్రామం లోనే పూర్తి చేసి, తర్వాత వారణాసిలో సంస్కృత పాఠశాలలో హయ్యర్ సెకండరీ విద్యను అభ్యసించాడు. ఆయన చిన్నప్పటి నుంచి హనుమాన్ భక్తుడిగా ఉండేవాడు. 1919 లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ దుర్ఘటనతో తీవ్రంగా కలత చెందిన ఆజాద్.. ఆ తరువాత 1921లో మహాత్మా గాంధీ నడిపిన సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. ఈ ఉద్యమంలో పాల్గొన్న నేరానికి తన పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యాడు. విచారణ సందర్భంగా కోర్టులో ఆయనను విచారిస్తున్న బ్రిటిష్ న్యాయాధికారి ఖరేఘాట్‌కు ఆ బాలుడిచ్చిన సమాధానంతో మతి పోయింది. వాస్తవానికి తన పేరు 'ఆజాద్' అని, తన తండ్రి పేరును 'స్వతంత్రం', తన నివాసం 'జైలు' అని చెప్పాడు. "మతిపోయిన ఆ న్యాయాధికారి చిదిమితే పాలుగారే ముఖారవిందు డైన ఆ బాలుడిని చూస్తూ కూడా అధికార దర్పంతో '15 కొరడాల దెబ్బల' శిక్ష ప్రకటించాడు. నరరూప రాక్షసులు కొరడా ఝుళిపిస్తూ ఒక్కొక్క దెబ్బ కొడుతుంటే.. ఆ బాలుని శరీరమంతా రక్తసిక్తమై పోయింది. అయినా ఆ బాలుడు దెబ్బ పడినపుడు వందేమాతరం, భారత్‌మాతాకీ జై అంటున్నాడు. ఈ ధైర్యం చాలా గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ రోజు నుండి ఆయన పేరు 'చంద్ర శేఖర్ ఆజాద్' గా మారింది. "సహాయ నిరాకరణోద్యమం ఆజాద్‌లో దాగి ఉన్న విప్లవ వాదిని మేల్కొలిపింది. ఎలాగైనా సరే భారత దేశాన్ని బ్రిటీష్‌వారి కబంధ హస్తాల నుంచి విడిపించాల్సిందే నని ఆయన బలంగా నిశ్చయించు కున్నాడు. అనుకున్నదే తడవుగా ఆయన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను స్థాపించాడు. భగత్ సింగ్, సుఖదేవ్, తదితరులకు మార్గ నిర్దేశకుడిగా మారి పోయాడు. ఆజాద్... 1926లో కకోరీ ట్రైన్ దోపిడీ, అదే సంవత్సరంలో వైశ్రాయి రైలును కాల్చివేయడం, లాలా లజపతి రాయ్ మరణానికి



కారణమైన బ్రిటిష్ వారిపై పగతీర్చు కోవడానికి 1928వ సంవత్సరంలో లాహోర్‌లో జె.పి. సాండర్స్‌ను కాల్చి వేయడం తదితర హింసాత్మక కార్యక్రమాల్లో పాలు పంచుకున్నాడు. ఒకానొక దశలో ఆజాద్ బ్రిటీష్ పోలీసులకు సింహస్వప్నంలా నిలిచారు. పోలీసుల హిట్‌లిస్ట్‌ను తయారు చేసుకున్న ఆయన వారిని చంపేదాకా వదిలి పెట్టలేదు. పదిహేనేళ్ల ప్రాయంలో అరెస్టయిన తరువాత బయటికి వచ్చి పోరాటంలో పాలు పంచుకున్న ఆజాద్... ఆ తరువాత తన మరణం దాకా కూడా ఒక్కసారి కూడా పోలీసులకు చిక్కలేదు. 1931, ఫిబ్రవరి 27వ తేదీన తన ఇద్దరు సహచరులను కలిసేందుకు అలహాబాదు లోని ఆల్ఫ్రెడ్ పార్క్‌కు చేరుకోగా, ఇన్ఫార్మర్లు ఇచ్చిన సమాచారం మేరకు బ్రిటీష్ పోలీసులు చుట్టు ముట్టారు. ఆజాద్‌ను లొంగి పోవాలంటూ హెచ్చరికలు చేశారు. అయినా కూడా మొక్కవోని ధైర్యంతో పోలీసులకు ఎదురు తిరిగాడు. వెంబడిస్తున్న పోలీసుల్లో ముగ్గురిని కాల్చి చంపాడు. ఐనా తరుముతూ వస్తున్న పోలీసులకు చిక్కే పరిస్థితి వచ్చింది. ఇక తుపాకీలో ఒకే ఒక్క బుల్లెట్ వుంది. దానితో వాళ్లను మట్టుబెట్ట లేనని తెలుసుకుని, బ్రిటిష్ వారి చేతిలో చనిపోవడం కంటే తనకు తానే ఆత్మత్యాగం చేసుకోవాలను కున్నాడు. వెంటనే తుపాకీని తన తలకు గురిపెట్టి కాల్చుకుని అమరుడయ్యాడు. "నీలో ఉన్నది ఉప్పునీరా? అయితే నీకోసమే బతుకు. కాదూ ఉడుకు రక్తమంటావా?అయితే దేశంకోసం మరణించు. నీ దేహం నిప్పుకణాల కొలిమి అయితే అనుక్షణం నీ ప్రాణాన్ని సంఘానికి సమర్పించు. నీ గుండెకాయ పత్తికాయ అయితే భరత మాతను మరిచిపోయి నీ సుఖమే చూసుకో" – ఇలా రోమాలు నిక్కబొడుచు కునేలా పలికిన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్. బతికుండగా బ్రిటీష్ వారు నన్ను పట్టుకోలేరు. వాళ్ళకు అంత దమ్ము లేదు. అని పదే పదే ఆజాద్ అంటుండే వాడు. "నా చావు నా చేతుల్లోనే ఉంది, శత్రువుల చేతుల్లో చావను" అంటూ చిన్ననాడు చేసిన శపథం నిజంచేస్తూ, పోలీసులకు చిక్కక, పిస్తోలుతో పేల్చుకుని స్వతంత్ర జీవిగా అస్తమించాడు. అజాద్ పోరాడిన తీరు భారతదేశ స్వాతంత్ర చరిత్రకే వన్నె తెచ్చిన ఘటన. భారతీయ యువతకు ఒక మహోజ్వల ప్రేరణ, అసమాన ఉదాహరణ. చివరిదాకా ఆజాద్‌ను ప్రాణాలతో పట్టుకోవాలని భావించిన బ్రిటీష్ పోలీసులు సాధ్యంకాక... ఆయన మృత దేహాన్ని స్వాధీనం చేసుకోవాల్సి వచ్చింది. ఆజాద్ ఆత్మత్యాగం ప్రజల్లో మరింత పట్టుదలను పెంచి, దేశభక్తిని రగిల్చింది. పోరాట పథం పట్టేలా ప్రోత్సహించింది. ఆజాద్ మరణించిన అలహాబాదు లోని ప్రయాగ్‌రాజ్ పార్కుకు చంద్రశేఖర్ ఆజాద్ పార్కుగా నామకరణం చేయ బడింది. మరణించే సమయంలో 'ఆజాద్' వద్ద ఉన్న పిస్టల్ అలహాబాద్ మ్యూజియంలో ప్రదర్శించ బడింది. 1988లో భారత ప్రభుత్వం చంద్రశేఖర్ ఆజాద్ ముఖచిత్రంతో తపాలా బిళ్ళను విడుదల చేసింది. 1965లో షహీద్ సినిమాతో ప్రారంభించి పలు భాషలలో ఎన్నో సినిమాలు నిర్మించ బడ్డాయి. 2018లో టెలివిజన్ సీరీస్ తీయబడింది. చంద్రశేఖర్ ఆజాద్ జన్మించిన మధ్యప్రదేశ్‌లోని భభ్రా (భవ్రా) గ్రామం చంద్రశేఖర్ ఆజాద్ నగర్‌గా పిలవడం జరుగుతోంది.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి తిరుప్పావడ సేవ

**వైభవంగా స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం**



ప్రతిఘటన, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో రిపోర్టర్ జంగిటి రవీందర్

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుప్పావడ సేవ అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. గురువారం ప్రాతఃకాలంలో సుప్రభాత సేవతో ఆలయంలో నిత్య కైంకర్యాలు జరిగాయి. కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం. స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని, లడ్డు, వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూర మంగళ హారతులు సమర్పించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి అన్నప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.


## పరిసరాల పరిశుభ్రత వల్ల ఎన్నో వ్యాధులు రాకుండా ఉంటాయి

ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య

పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల ఎన్నో వ్యాధులు రాకుండా ఉంటాయని జీహెచ్ఎంసీ పహడీషరీఫ్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు షేక్ అఫ్జల్ అన్నారు. రంజాన్ మాసాల సందర్భంగా స్వచ్ఛత ఉండాలని డివిజన్ పరిసర ప్రాంతాలలో పారిశుధ్య కార్మికులతో చెత్తాచెదారం లేకుండా క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయవద్దని సూచించారు. నిత్యావసర వస్తువులు విక్రయించే సమయంలో ఇంటి నుంచే సంచులను తీసుకుని వెళ్లాలని, ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దని తెలిపారు. పారిశుధ్య విభాగం సిబ్బంది రోజు వారి పనులను కొనసాగిస్తూనే ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి బస్తీలు పబ్లిక్ టాయిలెట్లు, ఖాళీ ప్రదేశాలు, వారాంతపు సంతలు తదితర ప్రాంతాల్లో ఉన్న చెత్తను తొలగించి ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ మోయిన్ బాబా, సూపర్వైజర్ బుడుమాల కుమార్ , పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## బొర్రా రామ్ రెడ్డికి ఘన నివాళి

**చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన తీగల కృష్ణారెడ్డి**



ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య

బాలాపూర్ లోని వైబీఆర్ గార్డెన్స్ లో జరిగిన వెంకటాపూర్ మాజీ సర్పంచ్ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సీనియర్ నాయకుడు బొర్రా జగన్ రెడ్డి తండ్రి బొర్రా రామ్ రెడ్డి దశ దినకర్మ కు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హాజరయ్యారు. బొర్రా రామ్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఘనంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య

చేవెళ్ల నియోజకవర్గం పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మీర్ పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ 1, 2వ వార్డు అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్, టీం కేవీఆర్ అధ్యక్షుడు టేకుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల పెన్నిధి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మీర్ పేట్ కార్పొరేషన్ 58, 59, 60. డివిజన్ల తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఇంద్రావత్ రవి నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, సిద్దాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ముత్తంగి కరుణానిధి. మాజీ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ, గాజుల మధు, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి. మాజీ కార్పొరేటర్లు ఏ భీమ్ రాజ్, కీసర హరినాథ్ రెడ్డి, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కొండ్రు గౌరీ శంకర్, యాదగిరి యాదవ్ బెల్లంకొండ నాగరాజ్, నాగేష్, శ్యాంసుందర్, ఉపాధ్యక్షురాలు కుందనం లత, శాంతి కిరణ్ చారి, విజయ్, ఎస్టి మోర్చా అధ్యక్షులు శీను నాయక్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గోలి శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, అనిల్ కుమార్, జగన్ ముదిరాజ్, మల్లికార్జున్ రమేష్, ప్రదీప్, ప్రశాంత్, భాస్కర్, భాస్కర్ రెడ్డి, కోట్ల గోపాల్ , చందు సంపట్ల, అనిల్ కుమార్, జైపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు. మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భట్టి కుమారుడి పెళ్లికి కేఎల్ఆర్ కు ఆహ్వానం

**ఉప ముఖ్యమంత్రి భట్టి కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహానికి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి పెళ్లి పత్రిక అందజేసిన భట్టి దంపతులు**

ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నివాసానికి కేఎల్ఆర్ వెళ్లారు. వచ్చే నెల మార్చి 5న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య పెళ్లికి రావాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ని డిప్యూటీ సీఎం భట్టి దంపతులను ఆహ్వానించారు. నార్సింగి నివాసంలో భట్టి తో కాసేపు లక్ష్మారెడ్డి భేటీ అయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న సమస్యలను వివరించారు. నిధులు, విద్యుత్ సమస్యలు లేకుండా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి ని కోరారు.

## ప్రకృతి రక్షించుకుందాం వైజ్ఞానిక దృక్పథం పెంపొందిద్దాం

**రాజ్యాంగాన్ని కాపాడుకుందాం**

**ప్రజాకవి జయరాజు విజ్ఞాన దర్శిని వ్యవస్థాప అధ్యక్షులు రమేష్ పిలుపు**

ప్రతిఘటన, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో రిపోర్టర్ జంగిటి రవీందర్





వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యమని ప్రముఖ ప్రజాకవి డాక్టర్ జయరాజు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ తెలియజేసినారు. గురువారం ప్రకృతి రక్షించుకుందాం మనే నినాదంతో విజ్ఞాన దర్శిని, నెహ్రూ సెంటర్, నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రకృతి విజ్ఞాన యాత్ర భువనగిరి జిల్లా కేంద్రానికి రాగానే వివిధ ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, అభ్యుదయవాదులు, రచయితలు, అంబేద్కర్ వాదులు, ప్రకృతి ప్రేమికులు స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి జయరాజు, రమేష్ మాట్లాడుతూ.. సమాజ మనుగడలో ప్రకృతి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈరోజు రోజురోజుకు ప్రకృతి మొత్తం కూడా ధ్వంసమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మానవుని యొక్క అభివృద్ధిలో కీలకపాత్ర సైన్స్ పోషిస్తుందని తెలియజేశారు. యువతి యువకులు శాస్త్రీయ పరమైన దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. ప్రకృతిని కాపాడుకొని వైజ్ఞానిక దృక్పథం పెంపొందించు కోవాలని పిలుపునిచ్చారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మానవునికి స్వేచ్ఛగా జీవించే హక్కు, భూమి, పకృతి , సంపద కుందే హక్కును రాజ్యాంగాన్ని కల్పించిందని అన్నారు. ఈరోజు పాలకులు ప్రజలను మభ్య పెట్టడానికి పెట్టడానికి మూఢత్వాలను ముందుకు తెస్తున్నారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముక్కెర్ల యాదయ్య అధ్యక్షత వహించగా వివిధ ప్రజా సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, బర్రె సుదర్శన్, సామ మల్లారెడ్డి, శ్రీనివాస చారి, జిట్ట భాస్కర్ రెడ్డి, కొడారి వెంకటేష్, భాస్కర్ నాయక్, రాజేష్ నాయక్, కొండమడుగు నరసింహ, మాటూరు బాలరాజు, దాసరి పాండు, మాయ కృష్ణ, లావుడియా రాజు, బొల్లు యాదగిరి, గడ్డం వెంకటేష్, ఈర్ల పల్లి ముత్యాలు, వనం ఉపేందర్, గంధమల్ల మాతయ్య, సీహెచ్. లక్ష్మి, కొండమడుగు నాగమణి, రాహుల్, బాలయ్య, మల్లేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ మలేరియా వ్యాధులతో జర భద్రం

ప్రతిఘటన ,మహేశ్వరం ముత్తయ్య రిపోర్టర్

డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో జర జాగ్రత్తగా ఉండాలని జల్ పల్లి మాజీ కౌన్సిలర్ కేంచె లక్ష్మీనారాయణ అన్నారు. జీహెచ్ఎంసీ జల్ పల్లి సర్కిల్ రిలయన్స్ కాలనీలో చిన్నారి సారిక డెంగ్యూ బారిన పడింది. విషయం తెలుసుకున్న లక్ష్మీనారాయణ ఆ బాలిక ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం జీహెచ్ఎంసీ సిబ్బందితో కాలనీలో శానిటేషన్ చేయించి, దోమల నివారణకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ అధికారులు దోమల నియంత్రణకు రెండు రోజులకు ఒకసారి ఫాగింగ్ చేయాలన్నారు. అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీ ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రాత్రి సమయాల్లో నిద్రించేటప్పుడు ఇంట్లో దోమలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమతెరలను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బుడమాల కుమార్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పగలే వెన్నెలా...

ప్రతిఘటన, చాంద్రాయణగుట్ట, రిపోర్టర్ శైలేష్ కుమార్

ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న సౌత్ జోన్ విద్యుత్ సిబ్బంది అధికారులు ఉప్పుగూడ, హనుమాన్ నగర్, శ్రీ నల్లపోచమ్మ దేవాలయం సమీపంలో ఉన్న కొన్ని విధుల్లో స్థంబాలపై వీధి దీపాలను కట్టి ఉంచారు, రెండు రోజులుగా 24 గంటల పాటు పట్ట పగలు కూడా వెలుగుతున్నాయి. ఎందు కొరకు పెట్టారో దేని కోసం పెట్టారో తెలియని బస్తీ వాసులు, చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న విద్యుత్ లైన్ మెన్లు, సిబ్బంది, అధికారులు స్పందించాలని బస్తీ వాసులు కోరుతున్నారు.

## సమాజంలో ప్రతి ఒక్కరూ దైవ భక్తిని అలవర్చుకోవాలి

ప్రతిఘటన మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య

సమాజంలో శాంతి, సద్భావన, వ్యక్తిగత మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్ రెడ్డి తెలిపారు. ఆదర్శ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లో శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామి 15వ సంవత్సరవార్షికోత్సవ సందర్భంగా సుదర్శన హోమం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దైవ చింతన మనిషిని సన్మార్గంలో నడిపిస్తూ, దయ, కరుణ వంటి సద్గుణాలను పెంచుతుందని, తద్వారా సమాజం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుబిక్షంగా ఉండాలని మరీ ముఖ్యంగా 58వ ప్రశాంతి హిల్స్ డివిజన్ వాసులు సుఖ సంతోషాలతో ఆయువు ఆరోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకొన్నట్లు గోపాల్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ నూతన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య

చిన్నారుల భవిష్యత్తు పునాదులు బాల్య దశలోనే పడతాయని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ సర్కిల్ పరిధిలోని బడంగ్ పేటలో నిర్మించిన శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యానికేతన్ నూతన భవనాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారుల భవిష్యత్తు పునాదులు బాల్య దశలోనే పడతాయని పేర్కొన్నారు. ఇలాంటి శిశు మందిరాల ద్వారా విద్యతో పాటు ఆధ్యాత్మిక విలువలు కూడా పెంపొందుతాయని, దాంతో పిల్లల ప్రవర్తనలో క్రమశిక్షణ, నైతికత, సామాజిక బాధ్యత వంటి లక్షణాలు అలవడతాయని తెలిపారు. విద్యా రంగంలో ఇలాంటి సంస్థలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ సర్కిల్‌కు సంబంధించిన స్థానిక నాయకులు, నిర్వాహకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహావిష్ణువు అలంకారంలో గరుడ వాహన శేవలో ఊరేగిన భక్తవత్సలుడు



### తిరువీధులలో అంగరంగ వైభవంగా దివ్య విమాన రథోత్సవం

ప్రతిఘటన, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జంగిటి రవీందర్

యాదగిరిగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాలలో గురువారం ఉదయం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీ స్వామివారిని శ్రీ మహావిష్ణువు అలంకారంలో గరుడ వాహన శేవలో అలంకరించి భక్తుల దర్శనార్థం తిరువీధులలో ఊరేగింపు వేడుక నిర్వహించారు. ఈ వేడుకలను శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా ఆలయ ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చకబృందం, పారాయణీకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కార్యనిర్వహణాధికారి జె. భవానీశంకర్, ఆలయ అనువంశికధర్మకర్త బి. నరసింహామూర్తి, జిల్లా కలెక్టర్ ఎమ్. హనుమంతరావు, ఇరిగేషన్ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయకార్యనిర్వహణాధికారుల, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకొని తరించారు.

### శ్రీ మహావిష్ణువు అలంకారము గరుడ వాహన శేవ ప్రత్యేకత



వైకుంఠవాసి శ్రీమహావిష్ణువు శ్రియః పతి శ్రీమన్నారాయణుడు భక్త రక్షణార్థము యోగ నిద్రలో జగత్తును రక్షణ గావించుట వేద ప్రసిద్ధమై ఉన్నది. శ్రీ మహావిష్ణువు అనంత కళ్యాణ గుణములను లెక్కింపనెవరికి సాధ్యపడదు. "విష్ణుం సదాహం శరణం ప్రపద్యే" అనే శరణాగతి దైవము శ్రీ మహా విష్ణువేనని సకల పురాణములు వేదములు పేర్కొనుచున్నవి. మహా విష్ణువు శబ్దమునకు అంతటా వ్యాపించి రక్షించువాడు అని అర్థము. లోక కంఠకులైన దానవులను సంహరించుటలో శ్రీ మహా విష్ణువే అంతర్లీనముగా ఉండి అనుగ్రహించునని పురాణములు ఇతి హాసములు తెలియజేయుచున్నవి. భగవానుడి వాహనము గరుడాళ్వార్ (గరుత్మంతుడు) వేద స్వరూపముని గరుడ వాహనములో భగవానుడు వేంచేయుట ఒక ప్రత్యేకత. "వాహన" శబ్దమునకు మోయుట అని అర్థము. భగవానుడిని మన వరకు తీసుకువచ్చి చూపించే గొప్ప తత్త్వ గరుడ వాహన సేవలో కలదు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు శ్రీ మహావిష్ణువు అలంకారంలో గరుడ వాహనంపై దర్శనం ఇచ్చుట ఎంతో విశిష్టతను సంతరించుకొనినది.

### సాయంకాల దివ్య విమాన రథోత్సవ వేడుకలు

సాయంకాలం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరము చతుస్థానార్చనలు, మూలమంత్ర జపములు, మండపారాధనలు, ద్వార తోరణ పూజలు, దివ్య ప్రబంధ పారాయణాదులు నిర్వహించెదరు. అనంతరము దివ్య విమాన రథోత్సవ వేడుకలు శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా నిర్వహించబడును. రథాంగహోమము, రథబలి నిర్వహించారు. శ్రీ స్వామివారి ఉత్సవమూర్తుల అలంకార సేవ రథంపై వేంచేపు చేసి భక్తుల దర్శనార్థము ఆలయ తిరువీధులలో అంగరంగ వైభవముగా ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.

### శ్రీ స్వామివారి దివ్య విమాన రథోత్సవము ప్రత్యేకత

"ఆత్మానం రథీనం విద్ధి, శరీరం రథమేవచ" అని భగవద్గీతలో రథోత్సవ విశిష్టతను తెలియజేయుచున్నది. రథము అనగా శరీరము అని, ఈ శరీరంలో భగవానుడు ప్రాణ రూపంలో ఉంటేనే అవయవములు కదలికను పొందగలవని వేదాంతర్థమును తెలియజేయుచున్నది. "రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే" అని రథారూఢుడైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించిన జన్మరాహిత్యం అని పురాణములు పేర్కొనుచున్నవి. బ్రహ్మోత్సవములలో శ్రీ స్వామి వారు వివిధ అలంకార సేవలలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహిస్తూ తిరువీధులలో దర్శన భాగ్యమును కలిగించి భక్తజన కోటికి మోక్షమును అందించుటకై రథారూఢుడై దర్శనమిచ్చుట ఎంతో విశేషమైయున్నది.

ప్రతిఘటన
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

## బీఆర్ఎస్ క్యాడర్ లో జోష్ నింపేందుకు

# వరుస పర్యటనలలో కేటీఆర్



**హైదరాబాద్ :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటేందుకు బీఆర్ఎస్ పార్టీ సర్వశక్తులు ఒడ్డింది. కానీ గెలుపు ముగింట బోల్తాపడింది. కేవలం 17 మున్సిపాలిటీలకు మాత్రమే పరిమితం అయింది. 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగ్గా ఒక్క కార్పొరేషన్ ను గులాబీ పార్టీ దక్కించుకోలేదు. దీంతో క్షేత్ర స్థాయిలో ఏం జరిగింది అనే దానిపై గులాబీ అధిష్టానం ఆరా తీస్తోంది. దీంతో ఫలితాల నుంచి తేరుకుని క్యాడర్ లో ఉత్సాహం నింపేందుకు గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వరుస పర్యటనలు చేస్తున్నారు. మున్సిపాలిటీలకు ఎన్నికల కంటే ముందే ఇంఛార్జిలను నియమించినప్పటికీ మాజీ, తాజా ఎమ్మెల్యేలే టిక్కెట్ల విషయంలో కీలకపాత్ర పోషించారు. దీంతో మాజీ ఎమ్మెల్యే లపై వ్యతిరేకతతోనే పార్టీ ఓడిపోయిందని చర్చజరుగుతుంది. ఏడు 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. కానీ ఏ ఒక్క కార్పొరేషన్ లోనూ విజయం సాధించ లేకపోయింది. రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, కరీంనగర్, నల్లగొండ, కొత్తగూడెం కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. ఇందులో ఒక మహబూబ్ నగర్ కార్పొరేషన్ లోనే 15 డివిజన్లలో విజయం సాధించింది. కొత్తగూడెంలో 60 డివిజన్లలో 8 స్థానాల్లో, కరీంనగర్ లో 66 డివిజన్లు ఉంటే 9 డివిజన్లలో బిఆర్ఎస్ గెలిచింది.

రాష్ట్రంలోని 4 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ ఖాతా తెరవలేదు. కోస్గి,మక్తల్, ధర్మపురి, భైంసా మున్సిపాలిటీల్లో ఒక స్థానంలోను విజయం సాధించలేదు. ధర్మపురిలో 15 వార్డులు, కోస్గిలో 16 వార్డులు ఉండగా అన్నింటిలోనూ కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. 13 మున్సిపాలిటీల్లో గులాబీ పార్టీ సింగిల్ డిజిట్ కు పరిమితం అయింది. ఇక ఎల్లారెడ్డి, యాదగిరిగుట్ట, వడ్డేపల్లితో పాటు సుల్తానాబాద్, పెద్దపల్లి, నందికొండ, మంథని, మధిర, కొడంగల్, హాలియా, చొప్పదండి, భూత్పూర్, ఆత్మకూర్ మున్సిపాలిటీల్లో ఒక్కోవార్డులోనే బీఆర్ఎస్ విజయం సాధించింది. పార్టీ బలంగా ఉందని అంటున్న అర్బన్ ప్రాంతాల్లోను గులాబీ పార్టీ ఓడిపోవడంతో నేతలు, క్యాడర్ మధ్య సమన్వయ లోపం మరోసారి బయటపడింది. .మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పీడ్ పెంచారు. వరుసగా జిల్లాల పర్యటనకు వెళ్తున్నారు. ఆదిలాబాద్, నాగర్ కర్నూల్, ఖమ్మం జిల్లాల్లో పర్యటించారు.ఆదిలాబాద్ జిల్లా జైలు లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను పరామర్శించారు. ఆ తర్వాత కుమ్మెర మల్లన్న ఘటనలో బాధిత కుటుంబాన్ని నాగర్ కర్నూల్ వెళ్లి ఓదార్చారు.ఖమ్మం నగరంలో వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారి ఇళ్లను కూల్చివేయడంతో నిరాశ్రయులను ఇతర బిఆర్ఎస్ నేతలతో కలిసి గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల్లో ఉండాలని కేటీఆర్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల ప్రభావం క్యాడర్ పై పడకుండా కేటీఆర్ వరుస పర్యటనలు క్యాడర్ లో ఎలాంటి జోష్ నింపుతుందో చూడాలి.

## వికసిత్ భారత్ 2026 పోస్టర్

# రిలీజ్ చేసిన సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్




**కరీంనగర్ :** వికసిద్భారత్ కరీంనగర్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ 2026 పోటీలకు గాను పోస్టర్ ను సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్ రిలీజ్ చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ఎమర్జెన్సీ పై తమ అభిప్రాయాలను ఆలోచనలను రాజ్యాంగబద్ధంగా ఏర్పడే పరిస్థితులను సవివరంగా వ్యక్తపరచాలని విద్యార్థులను ఉద్దేశించి కోరారు. వికసిద్భారత్ 2026 జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలను 18 నుండి 25 సంవత్సరాల వయసు గల యువతి యువకులకు 50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ: లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ, అనే విషయంపై మూడు నిమిషాల పాటు హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో మాట్లాడడానికి అవకాశం కల్పించారు. ఈ జిల్లాస్థాయి పోటీలకు ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 28 ఫిబ్రవరి 2026 న ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. ఈ పోటీలో పాల్గొనేవారు ముందుగా మై భారత్ పోర్టల్ లో విక సిద్ భారత్ ఈవెంట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు. టిజిసి జిటిఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. గత సంవత్సరం మాదిరిగానే విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా వ్యక్తపరచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి ఎం. వెంకట రాంబాబు మాట్లాడుతూ. జిల్లా స్థాయిలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కరీంనగర్ జిల్లా పేరు ప్రఖ్యాతులను జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లేలా తమ ప్రతిభను ప్రదర్శించాలి అన్నారు. విద్యార్థులంతా నిస్సంకోచంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పల్స్ పి.నితిన్ పాఠక్, టి.రాజయ్య, మరియు వికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీల సమన్వయకర్త బి. ఎలిజబెత్ రాణి అధ్యాపకులు , ఎన్ఎస్ఎస్ పిఓలు శ్రీనివాస్ రెడ్డి, సత్య ప్రకాష్, డాక్టర్ కే అర్జున్, వెంకటేశ్వర్లు, రాజేందర్ రాజేష్ తదితర అధ్యాపకులు ఎన్ఎస్ ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్రిక ప్రకటన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్



**రామగుండం :** రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో, మంచిర్యాల పట్టణం లోని పలు పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల నిఘాను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద సిబ్బంది బందోబస్త్, పెట్రోలింగ్ చేస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీపీ వెంట మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ మంచిర్యాల ఏసిపి ఆరు ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటనపై తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం తీవ్ర ఆగ్రహం.

ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి




**జయశంకర్ భూపాలపల్లి :** కుమ్మెర మల్లన్న జాతరలో 2 నెలల పసి పాపను కాలుతో తొక్కి చంపిన ఘటనపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో నిర్వహించిన వేలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి మాట్లాడుతూ...కులం పేరుతో కులాహంకరం. కులం అంటే ఏంటో తెలియని వయసు దేవుడంటే ఎవరో తెలియని పసి మనసు గుడిలోకి అడుగుపెట్టింది అని ఆ తల్లికి ఆమె చేతిలో ఉన్న 2నెలల పాపకు ఈ అగ్రవర్ణ రెడ్ల కులస్తుల సమాజం చేసిన అన్యాయం ఇది అంతే కాకుండా ఈ వ్యవస్తులు ఎవరికోసం పని చేస్తున్నాయి అని మండ్డిపడ్డారు ఆ పాప చావుకు కారణం ముమ్మాటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వ హత్యగా ఎరుకల సంఘం తరుపున తీవ్రంగా కండ్డీస్తున్నాం ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ పాప చావుకు కారణమైన వారిని వెంటనే ఉరి తియ్యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం లేకుంటే పెద్ద ఎత్తున్న ఉద్యమిస్తాం అని హెచ్చరిస్తున్నాం అంతేకాకుండా అధికార పార్టీ అండ ఉందని బీసీ కులాలపై అలాగే ఎస్సి, ఎస్టీ కులస్థులను తక్కువ జాతి కులస్థులని అగ్రవర్ణ కులస్థులు దాడికి దిగితే కాలు కింద వేసి తొక్కుతాం అని హెచ్చరించారు.

## జనసేన సభ్యత్వం - కార్యకర్తకు భరోసా

## ఉద్యమిలను తయారు చేసే సామర్థ్యం సాధకులదే

**గోనెగండ్ల :** జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజక వర్గపు ఇంచార్జ్ శ్రీశైలం దేవస్థాన పాలక మండలి సభ్యురాలు రేఖగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గోనెగండ్లలో గురువారం రోజు జనసేన సాధక్ సభ్యులకు సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ జనసేన కార్యకర్తలకు సభ్యత్వం ఎంతో భరోసా కల్పిస్తుందని, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే వారిని సభ్యత్వాలు చేయించే వారిని పార్టీ సాధక్ లుగా గుర్తించడం జరిగిందన్నారు, పార్టీ సభ్యత్వం పొందే వారిని ఉద్యమి లుగా పిలువబడుతుందన్నారు, మండలంలో గ్రామ గ్రామాల్లో పార్టీ సాదిక్ ఉన్నారని వారి ద్వారా పార్టీ సభ్యత్వం పొంది జనసేన పార్టీకి కొండంత బలం కలిగిన యువశక్తి సత్తా చాటేలా గ్రామీణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో ఉద్యమిలను తయారు చేసేలా సభ్యత్వాలు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజక వర్గ మీడియా ఇంచార్జ్ గానిగ బాషా, మండల నాయకులు మాలిక్, రామంజి నేయులు, భాస్కర్, ఉత్తేజ్, దూద్ పీరా, అలి బాషా, హనుమంతు, అదామ్ పాల్గొన్నారు.

## సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమం:సిఎస్

**హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, పారిశుధ్యం గ్రామీణాభివృద్ధి ఆరోగ్య తదితర కార్యక్రమాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లకు అవగాహన చైతన్య కార్యక్రమాల మాదిరిగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సచివాలయం తోపాటు హెచ్.ఓ.డి లలో ఈ-ఆఫీస్ ను అమలు చేయాలని ఆదేశించారు.

## జూబ్లీహిల్స్‌లోని మంగళగౌరీ షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదం !

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం భారీగా అగ్ని ప్రమాదం జరిగింది. రోడ్ నంబర్ 36లోని మెట్రో స్టేషన్ పక్కనే ఉన్న ప్రముఖ వస్త్ర దుకాణం మంగళగౌరి సిల్క్స్ షాపింగ్‌మాల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షాపింగ్ మాల్ లోపలి భాగంలో ప్రారంభమైన మంటలు అత్యంత వేగంగా భవనం మొత్తానికి విస్తరించాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, మంటలు మొదట లోపల అంటుకొని ఆ తర్వాత భవనం వెలుపల ఉన్న డెకరేషన్ సెట్టింగ్‌లతోపాటు మొత్తం భవనాన్ని చుట్టుముట్టాయి. వస్త్ర దుకాణం కావడంతో లోపల ఉన్న భారీ వస్త్ర నిల్వలు మంటలు త్వరగా వ్యాప్తించడానికి కారణమైనట్టు తెలుస్తోంది. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో మెట్రోస్టేషన్ మీదుగా వెళ్లే ప్రయాణికులు, వాహనాదారులు తీవ్ర ఉబ్బందులకు గురయ్యారు.సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ ఇంజన్లతో సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదం మరింత తీవ్రతరం కాకుండా ఉండేందుకు, మంటలు పక్కనే ఉన్న ఇతర వాణిజ్య భవనాలకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. భవనం వెలుపలి నుంచి, లోపలి నుంచి నీటిని చిమ్మి మంటలు తీవ్రత తగ్గించారు. ప్రమాదం జరిగిన సమయంలో షాపింగ్‌లో మాల్‌లో సిబ్బంది, వినియోగదారులు ఉన్నట్టు సమాచారం. భవనంలో చిక్కుకున్న సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ప్రత్యేక బృందాలు అతికష్టమ్మీద లోపలికి వెళ్లి వారిని రక్షించారు.

**కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది!**

ఈ భారీ అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా లేదా ఇంకా ఏదైనా కారణం ఉందో పోలీసులు విచారణ మొదలు పెట్టారు. అంతే కాకుండా ప్రమాదం జరిగిన భవనంలో అగ్ని మాపక రక్షణ వ్యవస్థలు సరిగా ఉన్నాయో లేవో కూడా తనిఖీ చేయనున్నారు. ప్రస్తుతానికి మంటలు అదుపులోకి వచ్చాయి. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను అధికారులు క్రమబద్ధీకరించారు

## ఇథనైల్ లీక్ కావడమే మరణానికి కారణం

**హైదరాబాద్ :** రాజమహేంద్రవరంలో చోటుచేసుకున్న కల్తీ పాల కలకలంపై రాష్ట్ర ప్రభుత్వం వేగంగా స్పందిస్తోంది. పాలను చల్లబరిచే మేషిన్‌లో కూలెంట్‌గా వాడే ఇథలిన్ గ్లైకాల్ లీక్ అయి పాలలో కలవడమే మరణాలకు దారితీసిందని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. పాలలో యూరియా కలిస్తే కిడ్నీ సమస్య రావడానికి, లివర్ దెబ్బతినడానికి కొంత కాలం పడుతుందని అధికారులు తెలిపారు. మంగళగిరిలోని ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండియన్, ఐపీఎం డైరెక్టర్ నీలకంఠారెడ్డి కీలక వివరాలు వెల్లడించారు. కల్తీ పాలు తాగిన ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మరణించగా, ప్రస్తుతం 15 మంది బాధితులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉందని, ఐదు నెలల చిన్నారితో పాటు ఇద్దరు చిన్నారులు కూడా చికిత్స పొందుతున్నారని వారు తెలిపారు.పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, పాలను చల్లబరిచే యంత్రంలో కూలెంట్‌గా వాడే ఇథలిన్ గ్లైకాల్ లీక్ అయి పాలలో కలవడమే ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. పాలలో యూరియా కలిసినట్లు వస్తున్న వార్తలను కమిషనర్ కొట్టిపారేశారు. ఒకవేళ యూరియా కలిస్తే కిడ్నీ సమస్యలు రావడానికి చాలా కాలం పడుతుందని, కానీ ఇథలిన్ గ్లైకాల్ ప్రభావం 3-4 రోజుల్లోనే తీవ్రంగా ఉంటుందని వివరించారు. బాధితుల చికిత్స కోసం చెన్నై, ముంబైల నుండి ప్రత్యేక మందులను తెప్పిస్తున్నట్లు పేర్కొన్నారు.బాధితుల ఇళ్ల నుంచి పెరుగు, నెయ్యి, వెనిగర్ వంటి 10 రకాల నమూనాలను సేకరించి పరీక్షల కోసం హైదరాబాద్, కాకినాడ ల్యాబ్‌లకు పంపారు. వీటి ఫలితాలు బుధవారం నుండి శనివారం మధ్య దశలవారీగా రానున్నాయి. ఈ ఫలితాల ఆధారంగా కల్తీకి సంబంధించి పూర్తి స్పష్టత రానుంది. ఇప్పటికే 110 కుటుంబాలకు చెందిన 315 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా, క్రియాటినిన్ స్థాయి ఎక్కువగా ఉన్న ముగ్గురిని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

**పాల విక్రయ, నిల్వ కేంద్రాల్లో తనిఖీలు**

ముందస్తు జాగ్రత్తగా ప్రభావిత ప్రాంతాల్లో డాక్టర్లను అందుబాటులో ఉంచారు. మరో నెల రోజుల పాటు ఇలాగే కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు. మరోవైపు, ఈ ఘటనపై పోలీసు విచారణ ముమ్మరంగా సాగుతోంది. బుధవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా పాల విక్రయ, నిల్వ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి, లైసెన్సులు లేని వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఐపీఎం డైరెక్టర్ నీలకంఠారెడ్డి హెచ్చరించారు.

ప్రతిఘటన
తెలుగు దిన పత్రిక

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

## బిజినెస్

### టీసీఎస్ ఏఐకి భయపడదు




దేశీయ ఐటీ సేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కృత్రిమ మేధస్సు (ఏఐ)కి భయపడదని కంపెనీ సీఈఓ కె కృతివాసన్ అన్నారు. కంపెనీ వార్షిక సమావేశంలో మాట్లాడిన ఆయన.. ఏఐ కారణంగా టీసీఎస్ ప్రస్తుత ఆదాయంలో కొంత తగ్గినప్పటికీ ఏఐ టూల్స్ ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏఐ కారణంగా జరిగే మార్పుల కోసం సిద్ధంగా ఉన్నామని, కంపెనీ విధానాల్లోనూ మార్పు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టులలో ఏఐని ఉపయోగించమని ఉద్యోగులకు చెబుతున్నాం, దీనివల్ల కంపెనీకి స్వల్పకాలంలో ఆదాయం తగ్గినా సరే ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. కంపెనీలో మొత్తం 6 లక్షలకు పైగా ఉద్యోగులు ఉన్నారు. వారంతా ఏఐ స్కిల్స్ కలిగి ఉండాలని ఆశిస్తున్నాం. యువ ఉద్యోగులతో పోలిస్తే, సీనియర్లు ఏఐని అలవర్చుకోవడం వెనుకబడ్డారని గుర్తించాం. కొత్త టెక్నాలజీ విషయంలో ఉద్యోగాలు పోతాయనే చర్చకు భయపడట్లేదు, దీన్ని అధిగమించేందుకు ఉద్యోగులు కూడా కొంత కష్ట పడాలని కోరుకుంటున్నామని వివరించారు. ఏఐని ఉపయోగించడం అంటే ఓపెన్‌ఏఈకి చెందిన చాట్‌జీపీటీ లాంటి ప్లాట్‌ఫామ్‌లకు సాధారణ ప్రాంప్ట్‌లను ఇవ్వడం మాత్రమే కాదు, దాంతో ఉపయోగపడే పరిష్కారాలను సాధించడం కూడా అని ఆయన పేర్కొన్నారు.

### తగ్గిన బంగారం ధరలు

ఇటీవల కాలంలో బంగారం ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకరోజు రేట్లు తగ్గి కాస్త ఊరటనిస్తుంటే మరో రోజు పెరిగి అమ్మో అనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ఈ ఫిబ్రవరి నెల నుంచి పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో గోల్డ్ ప్రియులు ధరలు తగ్గుతాయేమో అని ఎదురుచూశారు. కానీ వారికి నిరాశే మిగిలింది. ఇవాళ(ఫిబ్రవరి 26) హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపిస్తుంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర పై రూ.210 తగ్గి రూ.1,61,680గా ఉంది. ఇక ఆభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర పై రూ.200 పతనమై రూ.1,48,200కు చేరింది. ఇక వెండి (రాతిశ్రీలవతీ) ధరలు నిన్నటి ధరలతో పోల్చితే స్థిరంగా ఉన్నాయి. కిలో వెండి ధర నేడు(గురువారం) రూ.2,95,000 వద్ద కొనసాగుతోంది.

### మనీలాండరింగ్ కేసులో అనిల్ అంబానీ
### రూ. 3,716 కోట్ల ముంబై ఇల్లు అటాచ్




రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీకి సంబంధించి మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఆయన నివాసం 'అబోడ్'ను ఈడీ అధికారులు అటాచ్ చేశారు. ముంబైలోని పాల్‌హిల్ ప్రాంతంలో ఉన్న రూ.3,716.83 కోట్ల విలువైన 17 అంతస్తుల నివాసం 'అబోడ్'ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) జప్తు చేసినట్టు అధికారులు వెల్లడించారు. దీంతో ఈ కేసులో అటాచ్ చేసిన ఆస్తుల మొత్తం విలువ దాదాపు రూ.15,700 కోట్లకు పెరిగింది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ కంపెనీలు రూ. 40 వేల కోట్లకుపైన బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. తాజాగా జరిగిన జప్తు రిలయన్స్ కమ్యూనికేషన్స్(ఆర్‌కామ్)తో సంబంధం ఉన్న కేసులో భాగంగా జరిగింది. కాగా, నేడు(ఫిబ్రవరి 26) అనిల్ అంబానీ మరోసారి ఢిల్లీలో ఈడీ విచారణకు హాజరు కానున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఆయనకు ఈడీ సమన్లు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసు కింద అనిల్ అంబానీ స్టేట్‌మెంట్ నమోదు చేసేందుకు 2025, ఆగస్టులో ఆయన మొదటిసారిగా ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు.

# ఐడీఎఫ్‌సీ బ్యాంక్ ఫ్రాడ్ వ్యవహారంలో మాజీ మేనేజరే కీలక సూత్రధారి




ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో జరిగిన రూ. 590 కోట్ల భారీ మోసంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బ్యాంకు చండీగఢ్ బ్రాంచ్‌లో జరిగిన ఈ ఫ్రాడ్ వెనుక మాజీ బ్రాంచ్ మేనేజర్ హస్తం ఉందని, హర్యానా ప్రభుత్వ విభాగాల ఖాతాల నుంచి నిధులు మాజీ మేనేజర్ భార్య, బావమరిది నడుపుతున్న కంపెనీకి చెందిన ఖాతాలోకి మళ్లించారనేగ్రాఘ్భంతి కరమైన వివరాలు దర్యాప్తులో తేలాయి. హర్యానా అవినీతి నిరోధక విభాగం ఈ కేసులో ఇప్పటివరకు మాజీ బ్రాంచ్ మేనేజర్ రిభవ్ రిషి, బ్యాంకు మాజీ రిలేషన్‌షిప్ మేనేజర్ అభయ్, రిభవ్ భార్య స్వాతి సింగ్లా, ఆమె సోదరుడు అభిషేక్ సింగ్లాలను అరెస్టు చేసింది. ఈ మొత్తం వ్యవహారంలో బ్యాంకు మాజీ మేనేజరే సూత్రధారి అని అధికారులు గుర్తించారు. బ్యాంకు కార్యకలాపాల్లో అవకతవకలు సృష్టించి ప్రభుత్వ నిధులను అతడు షెల్ కంపెనీలకు మళ్లించినట్టు స్పష్టమైంది. అవినీతి నిరోధక విభాగం డైరెక్టర్ జనరల్ ఎఎస్ చావ్లా మాట్లాడుతూ.. రిభవ్, అభయ్ ఈ కేసులో ప్రధాన నిందితులు. వారిద్దరూ ఆరు నెలల క్రితమే ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు నుంచి తమ ఉద్యోగాలను వీడారని చెప్పారు. రిభవ్ రిషి ప్రస్తుతం ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు. 2025, సెప్టెంబర్‌లో హర్యానా ముఖ్యమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన పథకానికి సంబంధించిన నిధుల జమ కోసం ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకుతో పాటు ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఆ రాష్ట్ర అధికారులు రెండు అకౌంట్లు తెరిచారు. మొదట్లో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులు రూ. 50 కోట్లను, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రూ. 25 కోట్లు డిపాజిట్ చేశారు. ఆ తర్వాతే బ్రాంచ్ మేనేజర్‌గా ఉన్న రిభవ్ రిషి, రిలేషన్‌షిప్ మేనేజర్ అభయ్, హర్యానా ప్రభుత్వ శాఖ ఖాతాలను దుర్వినియోగం చేశారు. అనధికార లావాదేవీలు నిర్వహించి, సరైన అనుమతి లేకుండా రికార్డులను తారుమారు చేశారు. పెద్ద మొత్తంలో అంటే దాదాపు రూ. 300 కోట్లు ప్రభుత్వానికి చెందినన ఖాతాల నుంచి వీరు స్వస్తిక్ దేశ్ ప్రాజెక్ట్స్ అనే ప్రైవేట్ కంపెనీకి బదిలీ చేశారు. ఈ కంపెనీ రిభవ్ భార్య, ఆమె సోదరుడికి చెందినదని సమాచారం. అక్కడి నుంచి, డబ్బును ఇతర షెల్ కంపెనీలకు తరలించారు. దీనివల్లే ఈ ఫ్రాడ్‌ను వెంటనే గుర్తించడం కష్టమైంది. అయితే, ప్రభుత్వ పథకానికి సంబంధించిన నిధుల వినియోగంపై హర్యానా రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి ఉత్తర్వులు రాకపోవడంతో ఈ బ్యాంకుల్లోని అకౌంట్లను క్లోజ్ చేయాలని అధికారులు నిర్ణయించారు. దీంతో ఖాతాల్లోని సొమ్మును వడ్డీతో కలిపి బదిలీ చేయాలని బ్యాంకులకు లేఖలు పంపారు. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు అకౌంట్లోని సొమ్మును హర్యానా ప్రభుత్వానికి బదిలీ చేసి, ఆ అకౌంట్‌ను క్లోజ్ చేశారు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ మాత్రం ప్రక్రియను ఆలస్యం చేసింది. దీనిపై బ్యాంకు నుంచి సరైన స్పందన లేకపోవడం విచారణ కమిటీ వేయగా, వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నిందితులు సొమ్మునంతా షెల్ కంపెనీలకు ట్రాన్స్‌ఫర్ చేశారని తేలింది. బ్యాంకులో జరిగిన నిర్వహణా లోపాలతో అనుమానం ఉన్న లావాదేవీలను పరిశీలించడంతో, ప్రభుత్వ అకౌంట్లలోని మొత్తం రూ. 590 కోట్ల వరకు నిధులను దారి మళ్లించారనే విషయం బయటపడింది.

## మారని ట్రంప్ తీరు.. సోలార్ ప్యానెల్స్‌పై 126 శాతం టారిఫ్

ఇటీవలే ఇండియా-యూఎస్ మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని గురించి ఇరుదేశాలు అధికారిక ప్రకటన కూడా చేశాయి. అయితే, భారత్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరు మాత్రం మారడంలేదు.తాజాగా మరోసారి భారీ టారిఫ్ విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. భారత్ నుంచి అమెరికాకు వెళ్లే సోలార్ ఉత్పత్తులపై ప్రాథమికంగా 126 శాతం దిగుమతి సుంకాల్ని విధిస్తున్నట్లు వెల్లడించారు. ఫారెన్ సబ్సిడీల ఆధారంగా ఈ స్థాయి రేటు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విషయంలో భారత్ సోలార్ తయారీ రంగంలో అన్యాయమైన పద్ధతిలో సబ్సిడీలు ఇస్తోందని, దీనివల్ల అమెరికా స్థానిక తయారీదారులు నష్టపోతున్నారని అమెరికా వాణిజ్య విభాగం చెబుతోంది. సులభంగా చెప్పాలంటే, భారత్ నుంచి వెళ్లే సోలార్ ప్యానెల్స్ ధరలు, అమెరికాలో కంటే తక్కువగా ఉన్నాయని అర్థం. అందుకే అమెరికా భారత సోలార్ ప్యానెల్స్‌పై భారీ టారిఫ్ విధించింది. మనదేశంతో పాటు మరో రెండు దేశాలపైనా ట్రంప్ టారిఫ్ విధించారు. ఇండోనేసియా సోలార్ ఉత్పత్తులపై 143 శాతం, లావోస్‌పై 81 శాతానికి దిగుమతి సుంకాల్ని పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనతో అమెరికాకు సోలార్ ఉత్పత్తుల్ని ఎగుమతి చేసే మన కంపెనీలపై తీవ్ర ప్రభావం పడింది. దీనివల్ల బుధవారం స్టాక్ మార్కెట్లలో సోలార్ స్టాక్స్ భారీగా నష్టపోయాయి. ముఖ్యంగా వారీ ఎనర్జీస్ 11 శాతం, ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్, విక్రమ్ సోలార్ లిమిటెడ్ ఒక్కోటి 6 శాతం, సోలెక్స్ ఎనర్జీ లిమిటెడ్ 8 శాతం, వెబ్‌సోల్ ఎనర్జీ సిస్టమ్ లిమిటెడ్ 7 శాతం మేర క్షీణించాయి.



# ఆశలు సజీవం.. జింబాబ్వేపై భారత్ భారీ విజయం

**సమిష్టిగా బాదిన బ్యాటర్లు**
**అభిషేక్, హార్థిక్ అర్ధ శతకాలు**
**బెన్నెట్ పోరాటం వృథా**



చెన్నై: పొట్టి ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు జూలు విదిల్చింది. సెమీస్ రేసులో నిలవాలంటే భారీ విజయం అవసరమైన వేళ.. చెన్నైలో జరిగిన గ్రూప్-1 సూపర్-8 మ్యాచ్‌లో జింబాబ్వేను 72 పరుగుల తేడాతో ఓడించి ఆ ఆశలను సజీవంగా ఉంచుకుంది. బ్యాటర్లు సమిష్టిగా బాదడంతో ప్రత్యర్థి ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా.. 20 ఓవర్లకు 4 వికెట్ల నష్టానికి 256 పరుగుల రికార్డు స్కోరు చేసింది.
అభిషేక్ శర్మ (30 బంతుల్లో 55, 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' హార్థిక్ పాండ్యా (23 బంతుల్లో 50 నాటౌట్, 4 సిక్స్‌లు), తిలక్ వర్మ (16 బంతుల్లో 44 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) వీరవిహారం సృష్టించారు. రికార్డు ఛేదనలో జింబాబ్వే.. బ్రియాన్ బెన్నెట్ (58 బంతుల్లో 93 నాటౌట్, 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) పోరాటంతో 20 ఓవర్లకు 184/6 రన్స్ చేసింది. సికందర్ రజా (21 బంతుల్లో 31, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) అతడికి అండగా నిలిచాడు. బ్యాట్‌తో సత్తాచాటిన టీమ్ఇండియా.. బంతితో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేక చతికిలపడింది.

**బెన్నెట్ పోరాటం**

రికార్డు ఛేదనలో మెరుపులేమీ లేకపోయినా జింబాబ్వే బ్యాటర్లను ఔట్ చేసేందుకు భారత బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. బుమ్రాతో పాటు స్పిన్నర్లు వరుణ్, అక్షర్ సైతం తీవ్రంగా నిరాశపరిచారు. పవర్ ప్లేలో ఆ జట్టు వికెట్లేమీ కోల్పోకుండా పట్టుదలగా ఆడింది. 2 సిక్స్‌లు కొట్టిన మరుమాని (20), బెన్నెట్ తొలి వికెట్‌కు 44 రన్స్ జోడించారు. పవర్ ప్లే తర్వాత అక్షర్.. మరుమానిని బోల్తా కొట్టించి తొలి వికెట్ పడగొట్టాడు. కానీ అతడే వేసిన 9వ ఓవర్లో బెన్నెట్.. 6, 4, 6తో 19 రన్స్ రాబట్టాడు.
వరుణ్ తన రెండో ఓవర్లో మైయర్స్ (6)ను వెనక్కి పంపాడు. అయితే బెన్నెట్.. బుమ్రా ఓవర్లో సిక్స్‌తో టోర్నీలో మూడో హాఫ్ సెంచరీని నమోదుచేశాడు. ఇక అక్కడ్నుంచి రజా అండతో భారత బౌలర్లను ఆటాడుకున్నాడు. దూబె ఓవర్లో 6, 4, 4, 6తో ఏకంగా 26 రన్స్ వచ్చాయి. రజా, బెన్నెట్ మూడో వికెట్‌కు 72 రన్స్ జోడించి ఆ జట్టును భారీ ఓటమి నుంచి తప్పించారు. బెన్నెట్ ఆఖర్లో 3 పరుగుల తేడాతో సెంచరీని కోల్పోయాడు.

**ఎవ్వరూ తగ్గలే..**

తప్పక గెలవాల్సిన మ్యాచ్ అవడంతో క్రీజులోకి వచ్చిన భారత బ్యాటర్లందరూ దూకుడుగానే ఆడారు. ఎక్కువసేపు క్రీజులో లేకున్నా రెండు భారీ సిక్స్‌లు, ఓ బౌండరీతో శాంసన్ (24) ఇన్నింగ్స్‌ను ధాటిగానే ఆరంభించాడు. తన శైలికి భిన్నంగా ఆరంభంలో ఆచితూచి ఆడిన అభిషేక్.. శాంసన్ నిష్క్రమణ తర్వాత బ్యాట్‌కు పనిచెప్పాడు. ఇషాన్ కిషన్ (24 బంతుల్లో 38, 4 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి రెండో వికెట్‌కు 42 బంతుల్లోనే 72 రన్స్ జతచేశాడు. బెన్నెట్ 9వ ఓవర్ రెండో బంతికి లాంగాన్ మీదుగా అభిషేక్ కొట్టిన సిక్స్‌తో టీమ్ఇండియా వంద పరుగుల మైలురాయిని అందుకుంది. రజా ఓవర్లో సింగిల్‌తో ఈ టోర్నీలో అతడు తొలి అర్ధ శతకాన్ని అందుకున్నాడు. 26 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔట్ అయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న ఇషాన్.. రజా ఓవర్లో 4,6 బాదినా నాలుగో బంతికి గరవకు క్యాచ్ ఇచ్చాడు. వస్తూనే బౌండరీతో పరుగుల వేటను మొదలెట్టిన సూర్య (13 బంతుల్లో 33, ఫోర్లు 3 ఫోర్లు, 2 సిక్స్‌లు).. మపొస ఓవర్లో ఫోర్, సిక్స్ కొట్టాడు. కానీ అదే ఓవర్లో ఐదో బంతికి లాంగాన్‌లో అభిషేక్ ఇచ్చిన క్యాచ్‌ను రజా ఒడిసిపట్టుకున్నాడు. ధాటిగా ఆదే క్రమంలో సూర్య నిష్క్రమించినా అతడి స్థానంలో వచ్చిన తిలక్‌తో కలిసి హార్థిక్ జింబాబ్వే బౌలర్లను ఆటాడుకున్నారు. 15 ఓవర్లకే 176/4తో ఉన్న టీమ్ఇండియా.. ఆఖరి ఐదు ఓవర్లలో 80 రన్స్ రాబట్టింది.

**సెమీస్ రేసు ఇలా..**

ఈ విజయంతో గ్రూప్-1 పాయింట్ల పట్టికలో వెస్టిండీస్‌తో కలిసి 2 పాయింట్లతో భారత్ సమంగా ఉన్నా నెట్స్ రేట్ విషయంలో విండీస్(ం1.791) టీమ్ఇండియా (-0.100) కంటే మెరుగ్గా ఉండి రెండో స్థానంలో నిలిచింది. రెండు ఓటములతో జింబాబ్వే టోర్నీ నుంచి నిష్క్రమించగా దక్షిణాఫ్రికా సెమీస్‌కు అర్హత సాధించింది. వచ్చే ఆదివారం వెస్టిండీస్‌తో జరుగబోయే మ్యాచ్‌లో ఎవరు గెలిస్తే వారు గ్రూప్-1 నుంచి సెమీస్‌కు అర్హత సాధిస్తారు. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రైద్దతే మాత్రం అప్పుడు నెట్ రన్‌రేట్ కీలకం కానుంది. 2 ఈ మెగా టోర్నీ చరిత్రలో ఇదే రెండో అత్యుత్తమ స్కోరు. మొదటి స్థానంలో శ్రీలంక (2007లో కెన్యాపై 260/6) ఉంది.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్: 20 ఓవర్లకు 256/4 (అభిషేక్ 55, హార్థిక్ 50లి, రజా 1/29, మపొస 1/40);
జింబాబ్వే: 20 ఓవర్లకు 184/6 (బెన్నెట్ 97లి, రజా 31, అర్ష్‌దీప్ 3/24, అక్షర్ 1/35)

## స్పోర్ట్స్

### సెమీస్‌లో సఫారీలు..
### వెస్టిండీస్‌పై భారీ విజయం..
### మార్క్మ్ కెప్టెన్ ఇన్నింగ్స్



**అహ్మదాబాద్:** పొట్టి ప్రపంచకప్‌లో టైటిలే లక్ష్యంగా ఆడుతున్న దక్షిణాఫ్రికా అపజయమన్నదే లేకుండా సాగుతున్నది. గ్రూప్-1లో భాగంగా అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో ఆ జట్టు.. 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. విండీస్ నిర్దేశించిన 177 పరుగుల ఛేదనలో దక్షిణాఫ్రికా సారథి ఎయిడెన్ మార్క్మ్ (46 బంతుల్లో 82 నాటౌట్, 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌కు తోడు క్వింటన్ డికాక్ (24 బంతుల్లో 47, 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), రియాన్ రికెల్టన్ (28 బంతుల్లో 45, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపులతో 16.1 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఊదేసింది. మొదట బ్యాటింగ్ చేసిన కరీబియన్ జట్టు.. లుంగి ఎంగిడి (3/30), రబాడా (2/22), బాష్ (2/31) ధాటికి 83 పరుగులకే 7 కీలక వికెట్లు కోల్పోయినా లోయరార్డర్‌లో రొమారియా షెఫర్డ్ (37 బంతుల్లో 52 నాటౌట్, 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), జేసన్ హోల్డర్ (31 బంతుల్లో 49, 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఆదుకోవడంతో 176/8 రన్స్ చేసింది. మార్క్మ్‌క్రు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' లభించింది.

**ఓపెనర్ల దంచుడు**

బౌండరీతో ఛేదనను ప్రారంభించిన సఫారీల విజయం పవర్ ప్లేలోనే దాదాపుగా ఖాయమైంది. మార్క్మ్ తొలి బంతి నుంచే దంచుడు మంత్రాన్ని జపించగా క్రీజులో కుదురుకున్నాక డికాక్ కూడా అదే బాటలో నడిచాడు. జోసెఫ్ 6వ ఓవర్లో అతడు.. 6, 4, 6తో అలరించాడు. మోటీ ఓవర్లోనూ అదే సీన్ రిపీట్ అయింది. ఛేజ్ 8వ ఓవర్లో సిక్స్, ఫోర్ కొట్టిన అతడు.. చివరి బంతికి హోల్డర్ చేతికి చిక్కడంతో 95 పరుగుల వద్ద సఫారీలు తొలి వికెట్ కోల్పోయారు. మోటీ ఓవర్లో సింగిల్‌తో 27 బంతుల్లోనే మార్క్మ్ ఈ టోర్నీలో మూడో అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. ఛేజ్ ఓవర్లో మార్క్మ్ రెండు, రికెల్టన్ ఒక సిక్స్ బాదడంతో లక్ష్యానికి చేరువైన ఆ జట్టు.. హోల్డర్ 17వ ఓవర్లో బౌండరీతో ఛేదనను విజయవంతంగా పూర్తిచేసింది.

**లోయరార్డర్ ఆదుకోవడంతో..**

ఎంగిడి, రబాడా ధాటికి విండీస్ టాపార్డర్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. హోప్ (16), కింగ్ (21), హెట్‌మెయర్ (2), పావెల్ (9), ఛేజ్ (2), రూథర్‌ఫర్డ్ (12) దారుణంగా నిరాశపరిచారు. 10.2 ఓవర్లలో 83 రన్స్‌కే 7 వికెట్లు కోల్పోయిన వెస్టిండీస్.. పోరాడగలిగే స్కోరు చేసిందంటే అది హోల్డర్, షెఫర్డ్ చలవే. ఈ ఇద్దరూ సఫారీ బౌలర్లకు ఎదురొడ్డి 8వ వికెట్‌కు 57 బంతుల్లోనే 89 రన్స్ జోడించారు.

**సంక్షిప్త స్కోర్లు**

వెస్టిండీస్: 20 ఓవర్లకు 176/8 (షెఫర్డ్ 52లి, హోల్డర్ 49, ఎంగిడి 3/30, బాష్ 2/31);
దక్షిణాఫ్రికా: 16.1 ఓవర్లకు 177/1 (మార్క్మ్ 82లి, డికాక్ 47, ఛేజ్ 1/46)

ప్రతిఘటన
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026




# విరోష్.. పెళ్లి జోష్..
# అంగరంగ వైభవంగా విజయ్-రష్మిక వివాహం

## 'నా భర్తను పరిచయం చేస్తున్నా' అంటూ రష్మిక భావోద్వేగం

## బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా పొందానంటూ విజయ్ ఆనందోత్సాహం





విజయ్ దేవరకొండ, రష్మిక మందన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్ వేదికగా గురువారం అంగరంగ వైభవంగా జరిగిన కల్యాణంతో వెండితెర సూపర్‌హిట్ జోడీ.. మూడుముళ్ల బంధంలోకి ప్రవేశించింది. కొడవ, తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా వివాహం జరిగింది. 'గీతగోవిందం' చిత్రంతో వారిద్దరి ప్రణయ ప్రయాణం మొదలవగా, 'డియర్ కామ్రేడ్' సినిమాతో వారి ప్రేమ హాట్‌టాపిక్‌గా మారింది. ఏడేండ్ల దోబూచులాటకు తెరదించుతూ విజయ్, రష్మిక తమ బంధాన్ని ప్రపంచానికి పరిచయం చేసుకున్నారు. పెండ్లి ఫొటోలను పంచుకుంటూ 'ప్రాణస్నేహితురాలినే నా భార్యగా చేసుకున్నా' అని విజయ్ ట్వీట్ చేయగా.. 'నా భర్త మిస్టర్ విజయ్ దేవరకొండ' అని రష్మిక పోస్టు చేశారు.

'గీత గోవిందం' వారిద్దరి ప్రణయానికి శ్రీకారం చుట్టింది. అష్టపదుల సాక్షిగా చిగురించిన వలపు బంధం దినదిన ప్రవర్ధమానమై సప్తపదుల వైపు నడిపించింది. వెండితెర సూపర్‌హిట్ జోడీ నిజ జీవితంలో మూడుముళ్ల బంధంతో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. అగ్ర తారలు విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న (విరోష్) వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గురువారం ఉదయం 10:10 గంటలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడుముళ్లు వేశారు. కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ పెళ్లి వేడుకకు రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్ రిసార్ట్స్ వేదికగా నిలిచింది.

రెండు కుటుంబాల సంస్కృతులు, సంప్రదాయాల కలయికగా పెళ్లి ఘట్టాలను నిర్వహించారు. తొలుత తెలుగు సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిపించారు. సాయంత్రం నాలుగు గంటలకు కర్ణాటక కొడవ సంప్రదాయంలో పెళ్లి తంతుని నిర్వహించారు. వివాహానంతరం కొత్త జంటకు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు.

వివాహానంతరం విజయ్-రష్మిక మందన్న సోషల్‌మీడియాలో పెళ్లి ఫొటోలను పంచుకున్నారు. 'మీకు నా భర్తను పరిచయం చేస్తున్నా.. మిస్టర్ విజయ్ దేవరకొండ' అంటూ రష్మిక మందన్న ఎమోషనల్ పోస్ట్‌ని షేర్ చేసింది. 'విజయ్..నాకు జీవితంలో నిజమైన ప్రేమను పరిచయం చేసిన వ్యక్తి. ప్రశాంతత ఎలా ఉంటుందో నాకు చూపించిన వ్యక్తి. నిర్మొహమాటంగా నేను వ్యక్తం చేసే భావాలకు ఎప్పుడూ అడ్డు చెప్పని వ్యక్తి.
పెద్ద కలలు కనాలని, నేను ఏదైనా సాధించగలనని నమ్మకం కలిగించిన వ్యక్తి. స్నేహితులతో కలిసి చేసే ప్రయాణాలు ఎంత గొప్పగా ఉంటాయో తెలియజేసిన వ్యక్తి. నేను ఈయన గురించి ఒక పుస్తకం రాయగలను. ఓ మహిళగా నా కలల్ని సాకారం చేసి నన్ను ఈ స్థాయిలో నిలబెట్టావు. నేను నిజంగా అదృష్టవంతురాలిని విజ్జూ. ఇకపై ప్రతీది అందంగా, అర్థవంతంగా ఉంటుంది. ఎందుకంటే నువ్వు నాతో ఉన్నావు' అంటూ రష్మిక మందన్న తన పోస్ట్‌లో పేర్కొన్నది.

బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా చేసుకున్నా : విజయ్

వివాహానంతరం సోషల్‌మీడియా ఖాతాలో పెళ్లి ఫొటోలను షేర్ చేసిన విజయ్ దేవరకొండ తన ప్రేమకథను అభిమానులతో పంచుకున్నారు. తన బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా పొందానని చెప్పారు. 'ఓ రోజు ఆమె మిస్ అయినప్పుడు తెలిసింది.. తను పక్కనే ఉంటే బాగుండేదని. ఆమె ఎదురుగా ఉంటే తినే భోజనానికి కూడా ఓ అర్థం ఉంటుందని తెలుసుకున్నా. జిమ్‌లో తను పక్కనుంటే వర్కవుట్స్ తాలూకు కష్టం కూడా సులభంగా అనిపించేది. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మనశ్శాంతిని ఇచ్చే ఇల్లు తనే అని నాకు అర్థమైంది' అంటూ విజయ్ దేవరకొండ ఆనందం వ్యక్తం చేశారు.



# కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వనున్న వైష్ణవి

'బేబీ' చిత్రంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక్కసారిగా క్రేజీ బ్యూటీగా మారిపోయింది వైష్ణవి చైతన్య. ఫస్ట్ మూవీతోనే క్లాసిక్ హిట్ అందుకున్న ఈ బ్యూటీ..ప్రస్తుతం వరుస మూవీస్ చేస్తుంది. ఇందులో భాగంగానే ప్రజెంట్ ఆమె నటిస్తున్న చిత్రాల్లో 'ఎపిక్' ఒకటి. ఈ సినిమాతో ఆమె మరోసారి ఆనంద్ దేవరకొండతో జతకట్టబోతుండగా.. మూవీపై ఇప్పటికే ప్రేక్షకుల్లో అంచనాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ బ్యూటీ కోలీవుడ్ ఎంట్రీకి సిద్ధం అయింది. హాట్‌స్పాట్ డైరక్టర్ విఘ్నేష్ కార్తీక్‌తో జివి ప్రకాష్ ఓ ప్రాజెక్ట్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి ఫీమేల్ లీడ్ కోసం వైష్ణవి చైతన్యను ఫైనల్ చేశారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అన్నీ పనులు కంప్లీట్ కాగా.. త్వరలో దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇవ్వనున్నారు మేకర్స్. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన న్యూస్ నెట్టింట వైరల్ అవుతుండగా.. వైష్ణవి ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# జూలీయట్.. ఎందుకు మోసం చేసినవే!!

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న లేటెస్ట్ రివేంజ్ రొమాంటిక్ లవ్ స్టోరీ 'డెకాయిట్'. ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన అప్డేట్స్ ఆకట్టుకోగా.. తాజాగా ఫస్ట్ సింగిల్ 'రూబారూ' ప్రోమో రిలీజ్ చేశారు. 'జూలీయట్.. నువ్వు ఉంటావు కదా' అని స్టార్ట్ అయిన ఈ ప్రమోలో అడివి శేష్, మృణాల్ ఇన్నోసెంట్ లుక్స్ ఆకట్టుకుంటుండగా.. ఫైనల్‌గా అడివి శేష్ జైల్లో ఉన్నట్లు చూపిస్తూ ప్రోమో కట్ చేశారు. ఈ ప్రోమోను సోషల్ మీడియా వేదికగా హీరో అడివి శేష్ షేర్ చేస్తూ.. 'జూలీయట్.. ఎందుకు మోసం చేసినవే' అనే ట్యాగ్‌ను జోడించి ఆసక్తిని పెంచాడు. కాగా.. షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో.. ప్రకాష్ రాజ్, అనురాగ్ కశ్యప్, సునీల్, అతుల్ కులకర్ణి కీలక పాత్రలో కనిపించనున్నారు. భారీ అంచనాల మధ్య 'డెకాయిట్' చిత్రం ఉగాది కానుకగా మార్చి 19న థియేటర్లలోకి రానుంది.



# జాంబీల హంగామా మళ్లీ మొదలు

'జాంబీ రెడ్డి' అనే సరికొత్త ప్రయోగంతో హీరోగా ఎంట్రీ ఇచ్చి విమర్శకుల ప్రశంసలు అందుకున్న తేజా సజ్జా.. ప్రజెంట్ బాక్సాఫీస్ వద్ద వరుస బ్లాక్ బస్టర్స్‌తో సంచలనం సృష్టిస్తున్నాడు.పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీ బిజీగా ఉన్న ఈ యువ హీరో.. ఇప్పుడు తన కెరీర్‌లో ఫస్ట్ హిట్ ఇచ్చిన జోనర్‌లో మళ్లీ అడుగుపెడుతున్నాడు. తెలుగులో మొదటి జాంబీ సినిమాగా తెరకెక్కి రికార్డు క్రియేట్ చేసిన 'జాంబీ రెడ్డి'కి సీక్వెల్‌గా ఇప్పుడు 'జాంబీ రెడ్డి 2' పట్టాలెక్కడానికి సిద్ధమైంది. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని తెలుస్తుండగా.. మొదటి భాగం (జాంబీ రెడ్డి)కి ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించగా రెండో భాగాన్ని ఓ సర్‌ప్రైజింగ్ డైరెక్టర్ హ్యాండిల్ చేయబోతున్నారని టాక్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇక ఈ సీక్వెల్‌లో జాంబీల హంగామా మామూలుగా ఉండబోదని తెలుస్తుండగా.. ఈ ఎగ్జైటింగ్ న్యూస్‌తో ప్రేక్షకులు థ్రిల్ అవుతున్నారు.

PRINTED AND PUBLISHED BY KANUGULA SRINIVAS ON BEHALF OF VIPLAV MEDIA PVT. LTD. AT M/S SMIL YS ONLINE, H-NO : 6-7-48 VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY DIST, TELANGANA - 500070 AND PUBLISHED AT VIPLAV MEDIA PVT LTD. H-NO: 18-7-496 KANDIKAL GATE, CHARMINAR, HYDERABAD, TELANGANA - 500053. CEO & CHEIF EDITOR: VANGA NAGARAJU, EDITOR: VANGA VIPLAV. UDYAM- TS-02-0308842 PHONE NO: +919394517067, +918499094183.